నాలుగు పేజీలు అ. జి. 0—1—0

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

ఫోన్ నెం. 4280

స్థాపితము 1925 రిజిస్టర్డు H నెం. 45 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ. | సంపుటము 8 సంచిక 39

హైదరాబాద్ 17—2—55 గురువారం

17.2.55

100452

జాతీయ గీతం: దేశ్‌పాండే ప్రకటన

హుయిద్రాబాద్, ఫిబ్రవరి 16

జాతీయ గీతాన్ని తాము గౌరవించలేదని నేటి పత్రికల్లో వచ్చిన వార్త అసత్యమనీ యిలాంటి వార్తలతో పి.డి.ఎఫ్. పక్షపాతి తేజోవాదం నబుబ్‌కాదని నేను శ్రీ వి.డి. దేశ్‌పాండే ఒక ప్రకటన చేశారు. జాతీయ గీతమంటే తమకు గౌరవమనీ తమ మీటింగుల్లోకూడా దాన్ని పాడుతుంటామనీ ఆయనఅన్నారు. నిన్న అసెంబ్లీలో తాము కొద్దిగా ఆలస్యంగా వచ్చినందున జాతీయ గీతం ఆలపించేసమయంలో సీట్లవరకూవెళ్ళి నిలుచుని గౌరవాన్ని చూపేశామని కూడా ఆయన తెలిపారు. (యు.పి.ఐ.)

వైజాగ్ రేవులో అగ్నిప్రమాదం

విశాఖపట్నం, ఫిబ్రవరి 14

విశాఖపట్నం రేవులోఆగిన ఎస్- ఎస్- 'ఇండియన్ ట్రేడ్' కాస్త నేటిఉదయం 4 గంటలకు అగ్నిప్రమాదానికి గురైనందున ఆ నౌకలోగల 380 టన్నుల కార్గో తగులబడి 10 లక్షలకుపైగా నష్టం వాటిల్లింది. 12 పైరింజన్లు 2 టగ్‌లు వచ్చి 6 గంటలు కృషిచేస్తే, మధ్యాహ్నం 2 గంటలకు మంటలు పూర్తిగా చల్లారాయి. మోబిల్ ఆయిల్, పేపర్ రోల్స్, 2 టేల ప్లైవుడ్ షీట్లు, నూనెలు యీనౌకలోఉన్నాయి. ప్రాణాపాయంలేకున్నా కొందరుండి పైర్‌మన్‌లకు కాళ్ళుచేతులు నంధించాయి. 15 రోజులవరకు యీ నౌకను రేవునుండి కదలించే వీలులేదు. [యు- పి- ఐ]

వ్యక్తిగోప్పలను విడనాడి దేశశ్రేయస్సుకై కృషిసాగించండి

కులమతతత్వాలను దూరీకరించి పురోగమించాలని

పి. సి. సి. అధ్యక్షుని ఉద్ఘాటన

హైద్రాబాద్, ఫిబ్ర 16

కుల మతవర్గ తత్వాలను విడనాడి ప్రజాస్వామ్యపథంలో కృషిసాగిస్తూ పురోగమించ వలసిందిగా యీవేళజరిగిన నూతన పి. సి. సి, కార్యవర్గ ప్రథమ సమావేశానికి అధ్యక్షత వహించిన పి. సి. సి. అధ్యక్షులు శ్రీ. జె. వి. నరసింగరావు గారు కార్యకర్తల నుద్బోధించారు.

నూతన కార్యవర్గసభ్యులకు హృదయపూర్వక కాంక్షలనాన్నుండజేస్తూ ఆయన మెజారిటీ నిర్ణయాన్ని అంగీకరించి ప్రతివారూ ఎన్నికైన నాయకులతో సంపూర్ణంగా సహకరించి పనిచేయవలసిన ఆవశ్యకతను తెలిపారు. కాంగ్రెస్ గొప్ప సంప్రదాయాలుగల సంస్థ. ఇందులో అనేక దృక్పథాల వారున్నారు. సంస్థ వ్యవహారాల నిర్వహణలో ఎల్లరూ కలిసి సహకరించి పనిచేయాలి. దేశ శ్రేయస్సు దృష్ట్యా కృషిచేయాలి. కాంగ్రెస్ ఆదర్శాలు అందరికెరిగినవే. సంఘటిత మతతత్వాల తత్వాలను దూరీకరిస్తూ బాధ్యతగల కార్యకర్తలు సంస్థను ప్రజాస్వామ్య పథంలో ముందునకు కొంపోవాలి అని శ్రీ నరసింగరావుగారు ఉద్బోధించారు.

ఆవినీతి నిర్మూలన కృషి

నేడు పి.సి.సి. నూతన కార్యవర్గం వివిధశాఖల్లో అవినీతి లంచగొండితనాలను రూపుమాపే విధానాలను గూర్చి చర్చించింది. ప్రధాన రాజకీయ పక్షంగా ఉంటున్న కాంగ్రెస్ అవినీతిని గురించిన విమర్శలను వింటూ కూర్చోజాలదని నరసింగరావుగారన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి నిర్మూలన విధానాలను కార్యవర్గానికి నూచించేందుకు జె.వి. నర్సింగరావు, దేవీసింగ్ చౌహాన్, శ్రీనివాసరావు ఎల్లేశ్వర్, మహబూద్దీన్ అహ్మద్‌ఖాన్‌లతో కూడిన ఉపసంఘం ఏర్పాటు చేయబడింది.

అన్నారావు, చౌహాన్, పి. హనుమంతరావు గార్లతో అర్జన్సీ సబ్‌కమిటీ ఏర్పాటైంది.

ముతుండదాస్ మోహన్‌దాస్ సభ్యులని (కన్వీనర్), పన్నాలాల్ పిట్టి, కల్వ సూర్యనారాయణ, బి. సత్యనారాయణ, బాబుదేవనాయక్, టి. వి. రంగారెడ్డి, బంకట్‌లాల్‌బ్రదర్శాలతో అర్థికోపసంఘం కూడా ఏర్పాటైంది.

డెలిగేట్ల ఎన్నికలు

వరదన్నపేట, సిర్పూరుల్లో సంస్థాగత ఎన్నికలు జరిపేందుకు తీసుకోవలసిన నిర్ణయించాల్సిందిగా నేడు పి. సి. సి. కార్యవర్గం ప్రదేశ్ రిటర్నింగ్ అధికారిని కోరింది. ఖమ్మం ఎన్నికలవివాదమైన ఎ. ఐ. సి. సి. సంతి అభిప్రాయం తెలుసుకోవాలని నిర్ణయించబడింది.

ఇతర ఉపసంఘాలు

నేడు గాంధీభవన్‌లో సమావేశమైన పి. సి. సి. కార్యవర్గసభ్యులు ఐ. ఎన్. టి. యు. సి; సేవాదళ్ వ్యవహారాలనుకూడా చర్చించారు. వార్షిక లెక్కలు ఆమోదింపబడ్డాయి. పి. సి. సి. కి చెందిన యీక్రింది విభిన్న కమిటీల నియామకంకూడా జరిగింది:

కార్మిక సలహాసంఘం: జి. అంజయ్య (కన్వీనర్), మేల్కోటే, జె. వి. నర్సింగరావు, మహదేవప్ప రాంపురే, అక్బర్ హుస్సేన్, జి. సంజీవన్ రెడ్డి.

ప్లానింగ్ కమిటీ: డా॥ చెన్నారెడ్డి డా॥ మేల్కోటే, దేవీసింగ్ చౌహాన్, నారాయణదాస్ దాగా, ఎస్. సుందరేశ్వరరావు జాంబాల్, అయ్యంగార్, అనంజీవన్ రెడ్డి.

ఫైనాన్స్ కమిటీ: డా॥ చెన్నారెడ్డి డా॥ మేల్కోటే, దేవీసింగ్ చౌహాన్, నారాయణదాస్ దాగా, ఎస్. సుందరేశ్వరరావు జాంబాల్, అయ్యంగార్, అనంజీవన్ రెడ్డి.

పబ్లిసిటీ కమిటీ: దేవీ సింగ్ చౌహాన్, గోవిందరావుమోర్, మురళీధరరావు కాంప్టీకర్, మహిముద్దీన్, శేషారావు బాపూజీ, పి. డి. దేశ్‌ముఖ్ (పి. డి. ఎఫ్), జె. ఆనందరావు (యు. పి. పి), శ్రీపత్ రావు కదం (యు. పి. పి), శ్రీమతి రాజమణిదేవి.

పిటిషన్ కమిటీ, బిక్షారెడ్డి, డి. రామస్వామి, సయ్యద్ హుసేన్ (పి. డి. ఎఫ్), మాధవరావు సెలై (యు. పి. పి).

బిజినెస్ సలహాసంఘం: డి. జి. బిందూ, గోపాలరావు ఎక్బోటే, డా॥ చెన్నారెడ్డి, ఎస్. ఎన్. నివాస్కర్, ఎస్. రుద్రప్ప, వి. డి. దేశ్‌పాండే (పి. డి. ఎఫ్), సి. హెచ్. వెంకట్రామారావు (పి. డి. ఎఫ్), శరణగౌడ్ (యు. పి. పి)

అధ్యక్షుల పానెల్: అన్నారావు కణముళ్ళి, ఎ. రాజారెడ్డి (పి. డి. ఎఫ్) అంకతరావుమోరే (యు. పి. పి), జనూమూదేశం.

పబ్లిసిటీ లిటరేచర్ కమిటీ: గోపాలరావుఎక్బోటే, వి. వి. రాజు, నారాయణరావువకీల్, టి. వెంకట్రామారావు, అన్నారావు కణముళ్ళి, వరకాంతంగోపాలరెడ్డి, ఎ.రాజారెడ్డి, (పి. డి. ఎఫ్), అబ్దుల్‌రహమాన్ (పి. డి. ఎఫ్), జి. శ్రీరాములు (యు. పి. పి), టి. ఆర్. హీరామన్ (యు-పి-ఐ)

(యు-పి-ఐ)

'నా రాజీనామా తప్పనిసరి'

ఇక రాజకీయాల్లో ప్రవేశించనని టి. టి. కృష్ణమాచారి వివరణ

కుద్రాబాదు, ఫిబ్రవరి 16

కేంద్ర మంత్రివర్గంనుండి తాను రాజీనామా ఇవ్వడంలో తిరుగులేదని యీసాయంత్రం విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ టి. టి. కృష్ణమాచారి తెలిపారు. నన్ను పదవినుండి 'పైదొలగనీ యండనికోరాను. ఇక్కడికివచ్చేశాను. ఇకతర్వాత విషయం మీకు తాను చేతుల్లోఉందిఅని ఆయన అన్నారు. రేపు ప్రధానివచ్చి విసంగనీ తేల్చాలనీ తన రాజీనామావిరమణజరగాలనిశోరినా లాభంతండదనీ కృష్ణమాచారి స్పష్టపరిచారు.

తన రాజీనామాను గురించి పార్లమెంటులో తాపెట్టిప్రకటనా చేయబోననికూడా ఆయనఅన్నారు. తనకూ ప్రధానికీ మధ్యగల ఉత్తర ప్రత్యుత్తరాలను తాను బయటపెట్టదలచడం లేదనీ కావలసివస్తే ప్రధాని బయటపెట్టుకోవచ్చునని కూడా ఆయన అన్నారు. తాను కేంద్రంలో పనిచేయజాలని పరిస్థితిలో రాజీనామాయిచ్చానని విధానాలపైగాక పని పద్ధతులపై అభిప్రాయభేదాలువచ్చాయనీ తానూ పార్టీవ్యక్తి కావున యీ విభేదాలపై పత్రికలనుచేసి తోటివారిని ఇబ్బందిపరచదలచడంలేదనీ శ్రీ కృష్ణమాచారి తెలిపారు.

తాను కాంగ్రెసునుండి మాత్రము రాజీనామాఇవ్వబోననీ అయినా వీరి వీళ్ళవయస్సున్న తాను రాజకీయాల్లో తిరుగకుండా విశ్రాంతి తీసుకుంటానని అయనతెలిపారు. [యు-పి-ఐ]

శ్రీ బెండి కూర్మన్న సస్పెన్షన్

ఎ. పి. సి. సి. సంయుక్త కార్యదర్శి

విజయవాడ, ఫిబ్ర 16

శ్రీకాకుళం జిల్లా కొత్తూరు నియోజకవర్గంనుండి రాష్ట్ర ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకముగా కృషిచేస్తున్నందున ఆంధ్ర పి.సి.సి. సంయుక్త కార్యదర్శి శ్రీబెండి కూర్మన్నను కాంగ్రెసునుండి సస్పెండ్ చేయబడ్డారు. శ్రీ కూర్మన్న ప్రవర్తనపై శ్రీ గోపీకృష్ణ విజయవర్గీయ విచారణ జరిపి క్రమశిక్షణచర్య తీసుకోవాలని సిఫారసు చేశారు.

శ్రీ విజయ వర్గీయ సిఫారసుతో పాటు సస్పెన్షన్ ఉత్తర్వును కాంగ్రెస్ అధ్యక్షునికి పంపి ఆయన ఆమోదాన్ని కూడా ఎ.పి.సి.సి. పొందింది. ఇంకా కూర్మన్నపై విచారణ జరుగకలదు.

గోపిడి గంగారెడ్డి గైర్‌హాజర్

ఆరెసును తప్పించుకొంటూ రహస్యజీవనంగడుపుతున్నందున

హుయిద్రాబాద్, ఫిబ్రవరి 16

ఒకహత్యాకేసునసంబంధంలోపోలీసువారి అరెస్టునుండి తప్పించుకోవడానికి రహస్యజీవనం గడుపుతున్న పి.ఎస్.పి. శాసనసభ్యుడు శ్రీగోపిడి గంగారెడ్డి (నిర్మల్) నిన్న, నేడుకూడా అసెంబ్లీకి హాజరుకాలేదు.

అసెంబ్లీ నిబంధనల ప్రకారం 60 దినాలు అసెంబ్లీకిహాజరుకాకపోతే ఎవరైనా సభ్యత్వాన్ని కోల్పోతారు.

విద్యార్థులఉపసంఘం: వరకాంతం గోపాలరెడ్డి, వి. కేశవరెడ్డి, గోపాలరావుఎక్బోటే, సిద్దప్పఖేడ్గి, మహబూద్దీన్ అహ్మద్‌ఖాన్, ఎం. నారాయణరెడ్డి, దేవీసింగ్‌చౌహాన్, టి. అచ్యుతరెడ్డి, బాబుగౌడ్ నానాజాథే.

కాంగ్రెస్ చరిత్రోపసంఘం: ఎన్. నరోత్తమరెడ్డి (కన్వీనర్), వెంకట్రావ్ జాదవ్, ఆర్. జి. జాగిర్దార్, ఎన్. చెన్నారెడ్డి, సయ్యద్ అహ్మదుల్లాఖాదిరి, ఎమ్. హనుమంతరావు, కృష్ణస్వామి ముదిరాజ్, కృష్ణాచారి జోషి.

మైనారిటీవర్గాలనుండి సహకారాన్నిపొందేందుకై విచర్య అవసరమైతే ఆదర్శ తీసుకోడానికి పి. సి. సి. అధ్యక్షునికి కార్యవర్గం సంపూర్ణాధికారాలిచ్చినది.

రాజకీయ శిక్షణ తరగతులు

శ్రీ జె.వి. నర్సింగరావు చేతినమోదంలో రాజకీయ శిక్షణ తరగతుల ప్రాధాన్యాన్ని వివరించి జిల్లాశాఖలూ కాకమెటీలు వాటిని నడపాలంటూ కరీంనగర్, రాయచూర్ నారకర్నూలుల్లో ఇటీవల నడిపిన తరగతులను గూర్చి ప్రస్తావించారు. రాజకీయ తరగతుల నిలబడ్డానికై శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి కన్వీనర్‌గా, డా॥ ఎం. చెన్నారెడ్డి, దేవీసింగ్‌చౌహాన్, టి. వైద్యనాథన్, హెచ్. సి. హుడా, వి.బి రాజాగార్లతో ఒక ఉపసంఘం ఏర్పాటైంది.

శాసన సభ్యుడు శ్రీ మాధవరావు జ్యాన్‌పూర్కర్ కాంగ్రెస్‌లో చేరుతానని పెట్టుకున్నదరఖాస్తుతుఅసెంబ్లీ నాయకునికి పంపడానికి పి.సి.సి. నిర్ణయించింది. [యు.పి.ఐ. ఎ.ఎన్.ఎస్]

'నా రాజీనామా తప్పనిసరి'

ఇక రాజకీయాల్లో ప్రవేశించనని టి. టి. కృష్ణమాచారి వివరణ

కుద్రాబాదు, ఫిబ్రవరి 16

కేంద్ర మంత్రివర్గంనుండి తాను రాజీనామా ఇవ్వడంలో తిరుగులేదని యీసాయంత్రం విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ టి. టి. కృష్ణమాచారి తెలిపారు. నన్ను పదవినుండి 'పైదొలగనీ యండనికోరాను. ఇక్కడికివచ్చేశాను. ఇకతర్వాత విషయం మీకు తాను చేతుల్లోఉందిఅని ఆయన అన్నారు. రేపు ప్రధానివచ్చి విసంగనీ తేల్చాలనీ తన రాజీనామావిరమణజరగాలనిశోరినా లాభంతండదనీ కృష్ణమాచారి స్పష్టపరిచారు.

తన రాజీనామాను గురించి పార్లమెంటులో తాపెట్టిప్రకటనా చేయబోననికూడా ఆయనఅన్నారు. తనకూ ప్రధానికీ మధ్యగల ఉత్తర ప్రత్యుత్తరాలను తాను బయటపెట్టదలచడం లేదనీ కావలసివస్తే ప్రధాని బయటపెట్టుకోవచ్చునని కూడా ఆయన అన్నారు. తాను కేంద్రంలో పనిచేయజాలని పరిస్థితిలో రాజీనామాయిచ్చానని విధానాలపైగాక పని పద్ధతులపై అభిప్రాయభేదాలువచ్చాయనీ తానూ పార్టీవ్యక్తి కావున యీ విభేదాలపై పత్రికలనుచేసి తోటివారిని ఇబ్బందిపరచదలచడంలేదనీ శ్రీ కృష్ణమాచారి తెలిపారు.

తాను కాంగ్రెసునుండి మాత్రము రాజీనామాఇవ్వబోననీ అయినా వీరి వీళ్ళవయస్సున్న తాను రాజకీయాల్లో తిరుగకుండా విశ్రాంతి తీసుకుంటానని అయనతెలిపారు. [యు-పి-ఐ]

బక్షీని గురించి శ్రీ త్యాగి ప్రశంస

కాశ్మీర్ ప్రభుత్వంపై కమ్యూనిస్టు ప్రభావంలేదని వివరణ

జమ్మూ, ఫిబ్రవరి 16

భారతీయ దేశభక్తుల్లో బక్షీగులాం మహ్మద్ మకుటాయమానుడని యిక్కడికి దగ్గర్లో ఒక బహిరంగ సభయందు మాట్లాడుతూ కేంద్ర రక్షణ వ్యవస్థల మంత్రి శ్రీ మహావీర్ త్యాగి ప్రశంసించారు. మహాత్ముని తర్వాత నెహ్రూ, బక్షీ సాహెబ్‌లు ప్రజాదివ్యాసాన్ని శ్రేయస్సు చూరగొన్న నాయకులు అనీ కాశ్మీర్ వ్యవహారాలపై బక్షీ ప్రభావం అయిన పరిపాలనాదక్షత అందరు భారతీయ ముఖ్యులు తులకన్న అయనకు ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించినవని త్యాగీ పేర్కొన్నారు.

జమ్మూ పర్యటన కావించిన తాను ప్రజలెల్లరు బక్షీసాహెబ్ అడుగుజాడల్లో నడుస్తున్నారని తెలుసుకున్నానని శ్రీ త్యాగిఅన్నారు.

ఈనడుమ కేశంలో కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాంమహ్మద్ మాట్లాడుతూ అవాంఛనీయశక్తులకు తావివ్వరాదని హెచ్చరించారు. కాశ్మీర్‌కు కలిగే ప్రమాదం బయటినుండి కాదు,లోపలినుండే అంటూ బక్షీ మతపాక్షికశక్తుల విజృంభణను గూర్చి తీవ్రమైన హెచ్చరిక చేశారు. ప్రజాపరిషత్తు అంతరంగం గాను బహిరంగంగాను ఇండియావిధానాలను వ్యతిరేకిస్తూ కలవరానికి కారణమౌతున్నదని అయన అన్నారు.

కాశ్మీర్ ఆర్థికమంత్రి గిరిధర్‌లాల్ డోగ్రా కూడా ప్రసంగించారు. ఈ నాయకులు పాకిస్థాన్ సరిహద్దుల్లోని కాశ్మీర్ ప్రాంతాల్లోపర్యటిస్తున్నారు.

రాజప్రముఖ్ ప్రసంగంపై చర్చ ప్రారంభం

అసలు ప్రభుత్వం సాధించిన ప్రగతి లేనేలేదని దేశపాండే విమర్శ

హుయిద్రాబాద్, ఫిబ్ర 16

రాజప్రముఖ్ ప్రసంగాభినందన తీర్మానంపై నేడు రాష్ట్ర అసెంబ్లీలో మూడు రోజుల చర్చ ప్రారంభమైంది. ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే తన 40నిముషాల ప్రసంగంలో ప్రభుత్వం ప్రాంత బ్యూరో క్రాటిక్ పద్ధతులనే అనుసరిస్తూ ప్రజా శ్రేయస్సును నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. ఈ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించలేకపోతే మరొకరికిఅవకాశమివ్వాలని ఆయనకోరారు. నిరుద్యోగ సమస్యపెచ్చుపెరుగుతున్నది. శాంతిభద్రతల సమస్యకూడా ఉత్పన్నమవుతున్నదని శ్రీ త్యాగిఅన్నారు.

కాశ్మీర్‌లో కమ్యూనిస్టు ప్రభావంలేదు

ఈవేళ శ్రీ త్యాగిని విలేఖరులతోస్థిలో కూడా మాట్లాడుతూ కాశ్మీర్ ప్రభుత్వంపై కమ్యూనిస్టు ప్రభావంలేదనీ కాశ్మీరు నాయకులు భారతదేశానికి విశ్వాస పాత్రులని తాను నమ్మానని అన్నారు. బక్షీప్రభుత్వాన్ని అవమానాలు చేయడానికి యీపుకారు పుట్టించబడిందంటూ త్యాగి, జి.ఎం. సాదిఖ్ డి. పి. ధార్‌లు కమ్యూనిస్టులే అయితే తానూకమ్యూనిస్టునేనన్నారు.

రష్యానుండి ప్రోత్సాహం పొందిన దేశాలతో సంబంధాలుంచుకొనే వారిని ఇండియాలోని ఏపార్టీవారూ సహించకూడదని ఆయనఅన్నారు. [యు.పి.ఐ.]

ఫార్మోజా పరిష్కారానికి జెనీవా సమావేశం

భారతప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

టోయో, ఫిబ్ర 16

ఫార్మోజా సమస్యా పరిష్కారానికి జెనీవా సమావేశంవంటి అంతర్జాతీయ సమావేశం అవసరమని భారత ప్రధాని నెహ్రూ ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ స్పష్టపరిచారు. తాను వచ్చేజూలై, ఆగస్టులో మాస్కో వెడతాననికూడా ఆయన తెలిపారు. ఇందులోజాన్ తర్వాత ఆయనకు తీరికగా ఉండగలదు.

ఆఫ్రోఏషియన్ సమావేశంలోజపాన్ పాల్గొంటుందా అన్న ప్రశ్నకాయన యీ సమావేశం అత్యంత ప్రధానమైనదనీ విరోధాలు పాల్గొనేకపోయినా వాటికే సమర్థంగాని సమావేశానికే మీలోటు జరుగదనీ నెహ్రూఅన్నారు.

ఇరాక్ ప్రధానినూరీ సాయీద్‌తో తాను టర్కీ ఇరాక్ మిలిటరీ సంధిని గురించి మాట్లాడలేదనీ విదేశాలున్నా తాను సైనిక సంధులను అంగీకరించేవాడిని కానని నెహ్రూ అన్నారు.

నేడుకూడా నెహ్రూ ఈజిప్టుప్రధానితో చర్చలు జరిపారు.

తేనెటీగల రగడ

అహ్మదాబాద్, ఫిబ్ర 16

భుయారాజిల్లా ధినాజ్ గ్రామంలో నీడగల చెట్టుక్రింద కూర్చుని విశ్రాంతి పొందుతున్న పెండ్లివారిని తేనెటీగలు దాడిచేసినవి.

నూతన వధూవరులు, వారి బంధువులు చాల తికాకులు పడినారు. స్త్రీలు వంటకాలు చేయడానికి నిప్పుంటించారు. కాని ఆ తుగలు పొగను సహించలేక పోయినవి. ధ్వని చేసుకొంటూ వచ్చి పెండ్లివారిని దాడిచేసి కుట్టినవి. వారు తమ కాళ్ళలో సత్తువఉన్నంతవరకు పారిపోయినారు.

చర్చల వివరాలు

శ్రీ వి.డి. దేశపాండే తన విమర్శనా ప్రసంగంలో ప్రభుత్వం విజయవంతంగా కృషిచేయడానికి మూడులక్షాలు నిర్వచించారు. (1) పరిపాలనా యంత్రాంగాన్ని ప్రజాస్వామికం కావించడం (2) గ్రామపట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగనిర్మూలన (3) ప్రజల జీవనస్థాయి హెచ్చింపు. ఇవేవీ రాష్ట్ర ప్రభుత్వం చేయలేదని ఆయనఅన్నారు. జిల్లా బోర్డుల ఎన్నికలు జరిపిందనందుకు వతన్ జాగీర్ రద్దు విషయమైన ప్రస్తావనే రాజప్రముఖ్ ప్రసంగంలో లేనందుకు ఆయన విమర్శించారు. కమ్యూనిస్టుపార్టీ సాయుధ పోరాటం విరమించినా ప్రభుత్వం దానిని స్వేచ్ఛగా పనిచేయనీయడం లేదనీ భూసంస్కరణలద్వారా కోరిన ఫలితాలను ఆరు నెలల్లోనే సాధింపజేయాలని ఉన్నప్పటికీ భూస్వాములకు బలవరుస్తూ ప్రభుత్వం ల్యాండ్ కమీషన్ భూమిలెక్కలద్వారా మార్పును ఆలస్యం చేస్తున్నదనీ దేశపాండేఅన్నారు. బేసిక్ విద్య ఎందుకూ పనికిరాదనీ, మతతత్వం నిర్మూలింపబడాలనీ ఆయన అన్నారు. పోలీస్ చర్యముందు నాటి తక్కావీలు, జాగీర్ గ్రామాల్లోని శిస్తువసూళ్లు మాఫీ ఇవ్వాలని ఆయనకోరారు. రాష్ట్ర విభజనపై అసెంబ్లీలో తీర్మానం లేవదనందుకాయన విమర్శించారు.

నేటి చర్చల్లో ప్రతిపక్షసభ్యులు శరణ్‌గౌడ (యు.పి.పి.), అక్బర్ హుస్సేన్ (పి.డి.ఎఫ్.), గోవిందరావు మోర్ [కాంగ్రెస్]లు కూడా పాల్గొన్నారు.

అసెంబ్లీ తిరిగి రేపు 2-30 లకు వాయిదా పడింది. [యు.పి.ఐ]

అసెంబ్లీలోని వివిధ కమిటీలు

నూతన సంవత్సరానికి స్పీకర్ చేసిన నియామకం

హుయిద్రాబాదు, ఫిబ్రవరి 16

నేడు అసెంబ్లీలో స్పీకర్ శ్రీ టి. ఎన్. వైద్యనాథన్ నూతన సంవత్సరానికై యీక్రింది వారితో వివిధకమిటీల నేర్పరచారు:

ప్రివిలేజెస్ కమిటీ: దేవీ సింగ్ చౌహాన్, గోవిందరావుమోర్, మురళీధరరావు కాంప్టీకర్, మహిముద్దీన్, శేషారావు బాపూజీ, అచ్యుతరెడ్డి, ఎస్. చెన్నారెడ్డి (కన్వీనర్), రాంగోపాల్ నవేదర్, వి. వి. రాజు, బి. సత్యనారాయణరావు, బి. వి. దేశాయి.

కోసాన్‌బోర్డుపనంఘం: కె.జనార్దన్ రెడ్డి [కన్వీనర్], డా॥ చెన్నారెడ్డి, విశాంబరరావుహార్లేకర్, శంకరశెట్టిపాటిల్ దేవీసింగ్‌చౌహాన్, భోజరెడ్డి, వి. భాస్కరరావు, రాజుచంద్రారెడ్డి.

టీచర్లఉపసంఘం: మహబూద్దీన్ అహ్మద్‌ఖాన్ [కన్వీ], జనార్దనరావు దేశాయి, లింగాజీముక్తాజీ, రాఘవేంద్రాచార్యజాగిర్దార్, ఎన్. నరోత్తమరెడ్డి, రామారావు దేశ్‌పాండే, లక్ష్మారెడ్డి, సిద్దప్పఖేడ్గి.

నిరుద్యోగ ఉపసంఘం: కె. అచ్యుతరెడ్డి [కన్వీ], వి. వి. రాజు, వి. వి. సురుజూర్తి, రాజలింగం, విరూపాక్షప్ప, లక్ష్మారెడ్డి, వాసుదేవనాయక్, భోజరెడ్డి, నారాయణదాస్ దాగా, వీరేంద్రపాటిల్, బొజ్జం నరసింహులు.

తాలూకా పునర్నిర్మాణకమిటీ: వి.ఎస్. ఎన్. సావకీకర్ [కన్వీ], డా॥ చెన్నారెడ్డి, జనార్దనరావుదేశాయి, దేవీసింగ్ చౌహాన్, వి. వి. రాజు, విరూపాక్షప్ప, ఎన్. రామచంద్రారెడ్డి, ఎస్. చెన్నారెడ్డి, మహదేవప్ప రాంపూర్.

మూడేళ్లలో 6 సార్లు 144 సెక్షన్ ప్రయోగం

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో డిప్యూటీ హోంమంత్రివివరణ

హైద్రాబాద్, ఫిబ్ర 16

రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో యీవేళ డిప్యూటీ హోంమంత్రి శ్రీ శ్రీనివాసరావు ఎల్లేశ్వర్ 1952 నుండి యిప్పటివరకు రాష్ట్రములో 6 పర్యాయాలు- (1) ముల్కీ ఉద్యమం (2) పోలీసాక్షన్ రద్దు ప్రతికూల ఉద్యమం (3) అసెంబ్లీవద్దకు కార్మిక సంస్థల ఊరేగింపుల ఉద్యమం (4) ఆర్.టి.సి. సమ్మె (5) గుల్బర్గా నిజామాబాద్ మతసంఘటనలు పాకిస్థానాల సంఘటనలు (6) అసెంబ్లీ వద్దకు జిల్లాలనుండి రైతులువచ్చి ప్రదర్శనలు జరుపడం! నందర్భాలలో- 144 సెక్షన్ విధించబడిందనీ నల్గొండ జిల్లాలో నెలలతరబడి 144 సెక్షన్ అమలులో ఉన్నదని ప్రచారంచేయడం అసత్యాన్ని ప్రచారం చేయడమేనని శాంతి భద్రతల పరిపోషణకు రైతు సంఘం కార్యకలాపాలు, బంచరాయి పోరంబోకు భూములనుండి రైతుల తొలగింపు వగైరాలోద్యమాలవల్ల జిల్లాలో 4-9-54 నుండి 13-9-54 వరకు నల్గొండలో 30-8-54 నుండి 20-9-54 వరకు 144 సెక్షన్ ఉన్నదని వివరించారు.

దౌలతాబాద్ గ్రామంలో హరిజనుల పంటను దోంగిలించారన్న కేసుపై విచారణలు జరుగుతున్నాయనీ శ్రీ ఎల్లేశ్వర్ మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు. దంపుల యల్లారెడ్డి, చింతల యాదగిరి, నల్లానరసింలు, యీసిరెడ్డి, నరసింహారెడ్డిగార్లమీద అరెస్టు వారంట్లున్నాయా అన్న ప్రశ్నకాయన ప్రజా శాంతిభద్రతల దృష్ట్యా సమాధానమీయలేదు.

పాతగిర్నీ కార్మికుల ఉద్యమానికి సత్యాగ్రహానికు పేరుపెట్టినప్పటికీ అరెస్టయినవారు చట్ట వ్యతిరేక చర్యలవల్ల క్రిమినల్ కేసులపై అరెస్టయ్యారని ఆయన మరొకరికి తెలియ జరిచారు.

ఆవినీతి వ్యతిరేకశాఖచే 1953లో 54 మరు 1954 లో 66 మరు అధికారులపై కేసులోపణలుజరిగి విచారణలు సాగుతున్నాయనికూడా ఎల్లేశ్వర్ అన్నారు.

జైళ్ళకు సంబంధించిన తొలి ఖర్చులో మిగిలిన కూరగాయలద్వారా 1953-54 లో రు. 44095-2-3 లు అని ఆయన మరో ప్రశ్నకు జవాబుగా తెలిపారు.

విద్యామంత్రి జవాబులు

ఈవేళ అసెంబ్లీలో విద్యామంత్రి శ్రీ ఎల్కోటే ప్రశ్నోత్తరాల సమయములో జిల్లాబోర్డుల ఎన్నికలు జరిపించేందుకు ప్రాథమిక చర్యలన్నీ తీసుకోవలసిందిగా కలెక్టర్లకు ఉత్తర్వులుపంపబడ్డాయని తెలిపారు. ఆర్. ఎస్- ఎస్. తో సంబంధమున్నందున రీసరుటీదర్లు సస్పెండయ్యారని కూడా ఆయన వివరించారు. హెచ్. ఎస్. సి. కోర్సులో ప్రతి ఒక్కరికిగాను ప్రభుత్వం రు. 78, పెడ్నికల్ హెచ్. ఎస్. సి కై 423, గ్రాడ్యుయేషన్‌కు 439, సైన్స్ గ్రాడ్యుయేషన్‌కు 538, ప్రొఫెషనల్ కోర్సులకు 490 లు ఖర్చుపెట్టవలసి ఉందని ఆయన వివరించారు. ఇప్పుడు తలపెట్టబడుతున్న విద్యాకోర్సుమార్పుల వల్ల యీ ఖర్చు చాలవరకు తగ్గగలదని ఆయన అన్నారు.

డిప్యూటీ ఆర్థికమంత్రి సమాధానాలు

డిప్యూటీ ఆర్థికమంత్రి శ్రీ వి రూపాక్షప్ప సమాధానాలిస్తూ 1953 లో కుంగ్రులవర్యటనలకై రు.42396-0-6లు ఖర్చయినట్లు తెలిపారు. హైద్రాబాద్ ఆర్థికశాఖలో అత్యధిక ఖర్చుఉన్నట్లు కేంద్రంనుండి కుదరలేనందుకు కూడా ఆయన మరొక ప్రశ్నకుజవాబిచ్చారు. ఉక్కుకర్మాగారం హుయిద్రాబాద్ రాష్ట్రంలో స్థాపించాలని కేంద్రాన్నికోరడం జరగలేదని కూడా ఆయన అన్నారు.

రాష్ట్రంలో చేనేత, చేతివృత్తులు ఖద్దరు ఇతర గ్రామపరిశ్రమల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వానికి గ్రాంట్లుఅప్పులద్వారా రు. 5961164లు లభించాయని తెలుపుతూ ఆయన ఆవేదం ఏవిధంగా వినియోగింపబడినదీ వివరించారు. రాష్ట్రంలో తాజి బెల్లం పరిశ్రమకు 26-12-49 న ప్రారంభింపబడిందనీ రాష్ట్రంలోని 3 తాజి బెల్లం పరిశ్రమకు కేంద్రాల్లో 118కుండి కల్లుగీత పారిశ్రామికులకు తాజిబెల్లం తయారీలో శిక్షణఇవ్వబడిందనీఆయన అన్నారు. కేంద్ర సెస్ నిధినుండిరాష్ట్రానికి 1954 డిశంబరాఖరువరకు రు. 4372450 లు లభించాయని కూడా శ్రీ విరుపాక్షప్ప తెలిపారు. ఈసెస్సు నిధి విధంగా వినియోగింపబడినదీ ఆయన తన సమాధానంలో వివరించారు. [ఎ.ఎన్.ఎస్]

మంటల్లో 5 గురి ఆహుతి

ఒక కుటీరంలో అగ్నిప్రమాద ఫలితం

కలకత్తా, ఫిబ్ర 16

గత రాత్రి హీరాజిల్లాలోని నందిగాగన్ గ్రామంలో ఒక కుటీరం అగ్నిప్రమాదానికి గురై తగులబడి పోయినందున ఆ గుడిసెల్లో ఆరుగురుమాడిపోయారు.

ఓ గురు పిల్లలతోపాటు యాదవరుచి నిద్రిస్తున్న భార్యాభర్తల మంచం ప్రక్కనేఉన్న మండుతున్న ప్రాయ్యివల్ల యీ ప్రమాదం సంభవించింది. మంటలు వారందరినిఆహుతి గొన్నాయి.

అగ్ని ని

ఆంధ్ర రాష్ట్రంలో సోషలిస్టు ఉద్యమం

డా॥ లోహియా వివరణ

హైదరాబాదు, ఫిబ్ర 16

ఆంధ్రరాష్ట్రంలో కార్యకలాపాలు ముగించుకొని ఇక్కడికి తిరిగి వచ్చిన ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు డా॥ రామ మనోహర లోహియా కాంగ్రెసు, కమ్యూనిస్టులు అధికదురంతాలు చేయకుండా అదుపుపెట్టగలిగినన్ని స్థానాల్ని ఆంధ్రలో సోషలిస్టులు గెలుచుకోగలరని అన్నారు. కాంగ్రెసు ప్రజల్ని భయపెట్టకుండా, కమ్యూనిస్టులు ప్రజలను మోసగించకుండా ఆంధ్రదేశంలో సోషలిస్టు ఉద్యమానికి శంకుస్థాపన చేయడానికి తగినన్ని స్థానాలు సోషలిస్టులకు వస్తాయని డా॥ లోహియా అన్నారు.

ఈ ఎన్నికలలో కమ్యూనిస్టులు గెలుపొందితే వారిదురంతాలనుగురించి ప్రజల్ని భయపెట్టడానికి అవకాశం ఉంటుందనీ, కాంగ్రెసు గెలుపొందితే త్వరలోగాకపోయినా కొంత కాలానికయినా కమ్యూనిస్టులసాయుధపోరాటం వస్తుందని డా॥ లోహియా అన్నారు.

డా॥ లోహియా రైలులో రాత్రి అయిలదేరి నాగపూర్ వెళ్ళారు.

ధనుష్కోటి వారధి

రామేశ్వరం, ఫిబ్ర 16

సముద్రం కోత కోస్తున్నందువలన ప్రస్తుతస్థానంనుండి ధనుష్కోటి వారధిని తొలగించి మరొకచోట నిర్మించుటకై కేంద్ర ప్రభుత్వం నియమించిన నలుగురు సభ్యులుగలకమిషన్ ఇక్కడికి వచ్చి విచారించినది. సముద్రము ఎక్కడ కోత కోయుచున్నదో చూడబడినది.

తూతుకుడి మిషన్‌లో చీఫ్ ఇంజనీర్ దక్షిణ రైల్వే పోర్టు డెవలప్‌మెంట్ ఆఫీసర్లు మూర్తైన్ సూపరింటెండెంటు ఆఫీసర్లు ఇందుకలరు.

[యు-పి. బి]

పామాం వాసు ఎంతో

యిష్టమైనవి ఎందుకంటె-

అది మంచి సబ్బు అని మీకు నిశ్చయముగా తెలియును ఎందుకంటె అది టాటా తయారు.

A TATA PRODUCT

ఇండియా పెట్టుబడితో, ఇండియా నిర్వహణ క్రింద, ఇండియాలోనే తయారవుతున్నది.

టాటా సోప్స్ లిమిటెడ్ ప్రతి మంగళ వారము, లక్ష్మీవారము, శనివారము రాత్రి 9 గంటలకు రేడియో సిలోన్‌లో వినండి

TS-9771(R)

దాని పొడువునకు కూడ మీకు యిష్టపడతారు. . . ఎందుకంటె ప్రతి బిళ్ళ ఎంతో కాలము వచ్చును!

గోలకొండపత్రిక

జయ సం॥ మాఘ బ॥ ౧౦ గురు వారం

రాజప్రముఖ్ ప్రసంగం

హైదరాబాద్ శాసనసభ బడ్జెటు సమావేశాన్ని ప్రారంభిస్తూ రాజప్రముఖ్ రాష్ట్ర అభివృద్ధిసాధనకై ప్రభుత్వము చేస్తున్న కృషిని, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరించారు. వీరి ప్రసంగం శ్రేయోరాజ్యలక్ష్యముగా ప్రభుత్వ పురోగమనం ఏ విధముగా సాగుతున్నదో స్పష్టము చేస్తున్నది. రాజప్రముఖ్ ప్రసంగానికి హాజరవక పి. డి. ఎఫ్. సభ్యులుచేసిన వాకౌటు ఒక లాంఛనగా మారిపోయినందున దానికి అంత ప్రాధాన్యం ఇవ్వవలసిన అవసరంలేదు.

రాజప్రముఖ్ తమ ప్రసంగములో గత సంవత్సర ప్రభుత్వ కార్యకలాపాలను సమీక్షిస్తూ ప్రభుత్వము అమలు పరుస్తున్న భూసంస్కరణవల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వచ్చే మార్పుల జాగ్రత్తగా పరిశీలింపగలదని అవసరమైనచో కౌలుదారీ వ్యవసాయకభూముల చట్టంలో అవసరమైన మార్పులు చేయబడగలవన్న సూచన ఆహ్వానింపదగినదిగాఉన్నది. ఎంత జాగరూకతలతో ఆలోచించి శాసనాల తయారుచేసినను అవి సమగ్రంగా, లోపరహితంగా ఉండగలవని వాటిని మార్చవలసిన అవసరం ఉండబోదని తలచవలసిన అవసరంలేదు. శాసనాల అమలులో లభించే అనుభవము దృష్ట్యా అందు పొడచూపే లోపాల సవరించుకొంటూ సమగ్రత్వాన్ని సాధించడమే ఉచితమైన పని.

ప్రభుత్వం అవినీతి విచారణ సంఘ సిఫారసుల ననుసరించి లంచగొండితనం నిర్మూలనకై ప్రత్యేక శాఖల ఏర్పరుస్తుండటం నిస్సందేహంగా ప్రాముఖ్యంగల విషయం. ఇట్టి శాఖ నిర్మాణంద్వారా పూర్వంకన్నా ఇక ముందు లంచగొండితనం అవినీతికి సంబంధించిన నేరముల సక్రమ పంథాలో విచారించి, ప్రభుత్వ వ్యవస్థలో యీ దుర్గుణము లేకుండా చేయుట సాధ్యంకావచ్చును. రాజప్రముఖ్ నిరుద్యోగసమస్యా నిర్మూలనకు ప్రభుత్వము ఏయేచర్యల తీసుకొంటున్నదో తమ ప్రసంగములో పేర్కొన్నారు. లోపభూయిష్ఠమైన నేటి విద్యావిధానంవల్ల నిరుద్యోగుల సంఖ్య రోజు రోజుకూ అభివృద్ధి చెందుచుండగా దీనికి తోడు ప్రభుత్వ సివిల్ సప్లయిస్ మరియు కరోడ్గిరీశాఖలలో పెక్కుమందిని రిట్రెంచిచేయడంవల్ల గోరు చుట్టుపై రోకటిపోటులా ఈ సమస్య మరింత క్లిష్టరూపాన్ని ధరించునది.

రాష్ట్రంలో నిరుద్యోగఉద్ధృతాన్ని తగ్గించుటకు ప్రభుత్వము అనుసరిస్తున్న విధానం ఎక్కువగా విమర్శకు గురి అగుచున్నది. ఒకవైపు రిట్రెంచి చేయబడినవారికి ఉద్యోగాలు చూపుటకు ప్రభుత్వ శాఖలలో డైరెక్టు రిక్రూటుమెంటు ఆపబడటమే కాక ఉద్యోగాలలో చేరుటకై వయఃపరిమితిని 25 సంవత్సరాలకు ఖచ్చితముగా అమలుపరచు చుండటంవల్ల చాలామందికి శాశ్వతంగా ప్రభుత్వోద్యోగాలు లభ్యమయే అవకాశాలు మృగ్యం చేయబడుతున్నవి. ప్రస్తుతము రిట్రెంచి చేయబడినవారినే ఉద్యోగాలలోకి తీసుకొంటున్న కారణంగా ఇప్పుడు కళాశాలలనుండి బయటికివచ్చిన విద్యావంతులకు ఉద్యోగాలు లభింపకపోవడం, ఉద్యోగావకాశాలు లభించే కాలంనాటికి వీరి వయఃపరిమితి పెరిగిపోవడం జరుగగలదు. ఈ కారణంవల్లనే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యా పరిష్కారానికిగాను అవలంబిస్తున్న విధానం విద్యావంతుల వర్గము నుండి విమర్శకు గురి అవుతున్నది.

గత సంవత్సరం ఆగస్టునెలలో రాష్ట్రపు కొన్ని ప్రదేశములందు కొందరు దుండగులు పాకిస్తానకుల ఎగురవేసి శాంతి భద్రతలకు భంగము కల్పించుటకు ప్రయత్నించినా ఎక్కువ దుష్ఫలితాలు గలుగకుండా పరిస్థితులు సమర్థవంతముగానే అదుపు చేయబడినవి. పోలీస్ చర్య తర్వాత క్రమంగా రాష్ట్రమందు నేరములసంఖ్య తగ్గి ప్రశాంతత హెచ్చినది. శాంతి భద్రతలు ఇనుమడించుచుండుటతో రాష్ట్ర పునర్నిర్మాణము సుకరంగా సాగిపోతున్నది. విద్యారంగమందు రాష్ట్రం గమనార్హమైన అభివృద్ధిని సాధించుచున్నది. పాఠశాలల సంఖ్య పెంచబడుటయే కాక బేసిక్ విద్యావిధానమునకు ఎక్కువ ప్రోత్సాహము ఇవ్వబడుచున్నది.

చేనేత పరిశ్రమకు, కుటీర, గ్రామ పరిశ్రమలకు కేంద్రం అనుసరిస్తున్న విధానానికి అనుగుణంగా తగు చేయూత ఇవ్వబడుచున్నది. ప్రజారోగ్య పరిరక్షణకై ప్రస్తుత వైద్యశాలల విస్తృతపరచడం, క్రొత్తవాటిని స్థాపించడం జరుగుచున్నది. రాష్ట్ర ఆహారపరిస్థితి నేడు అత్యంత సంతృప్తికరంగా ఉన్నది. ఆహార ధాన్యముల ధరలు తగ్గుటతో సామాన్య ప్రజలకు సౌకర్యము చేకూరినను రైతులలో ఆందోళన వ్యాపించుచున్నది. మిగతా వస్తువుల ధరలు తగ్గకుండా వీటి ధరలు మాత్రమే అధికముగ తగ్గుటవల్ల రైతులు ఎక్కువ నష్టపడవలసి వచ్చుచూట నిజము.

హైదరాబాద్ రాష్ట్రంలో ఉద్యోగ పరిస్థితి

డిసెంబరుకన్న జనవరిలో పరిస్థితి బాగుపడినదైనం

హైదరాబాద్, ఫిబ్ర 16

హైదరాబాద్ రాష్ట్రంలో ఉద్యోగ పరిస్థితి మొత్తంమీద అభివృద్ధిమార్గాన పడింది. జనవరిమానంలోస్థితి అంతకు ముందు మాసంతో పోల్చినప్పుడు ఈ అభివృద్ధి స్పష్టమౌతున్నదని కేంద్ర కార్మిక శాఖ ప్రతినిధి ఒకరుఅన్నారు.

ఈ అభివృద్ధి ముఖ్యంగా ప్రభుత్వ వర్గంలో బహుముఖ అభివృద్ధి కార్యకలాపాల రూపొందించడం ఫలితంగా ఏర్పడింది. స్థానిక పారిశ్రామికసంస్థలు కూడ అనేకమంది నిపుణులు, నిపుణత లేని కార్మికుల్ని నియమించినవి.

ఇటీవల రాష్ట్రంలో నెలకొల్పబడిన కేంద్రప్రభుత్వ సంస్థలైన ఆహారప్రాంతీయ డైరెక్టరేటు, పనివారల స్టేట్ ఇన్స్యూరెన్సు శాఖ, సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వశాఖ పబ్లిసిటీ శాఖ ఎస్టాబ్లిషుమెంటు ఎక్స్‌టెంషన్ల ద్వారా అనేకమందికి పనికల్పించినవి.

వచ్చే రెండుమాసాలలో నందికొండ నదీలోయ ప్రాజక్టు అమలు, థెర్మల్ ఎలక్ట్రికల్ పవర్ ప్రణాళికలు అనేకమంది నిపుణులు, నిపుణత లేని వారు అయిన పనివారలకు ఉద్యోగంకల్పించి ప్రస్తుత నిరుద్యోగ పరిస్థితిని తగ్గించగలదని ఆయనఆశాభావం వెలిబుచ్చారు.

కొరంగాబాద్‌లోని ఇండియన్ టూరిస్టుల సమాచార కార్యాలయం వినరింపబడుతుందని, లక్నో నుండి మిలటరీ అకౌంట్ల కార్యాలయం కొరంగాబాద్‌కు మారునని, వీటివలన తగినంతకుండికి ఉద్యోగం లభించునని ఆయన వెల్లడించారు.

జనవరి మాసాంతానికి హైదరాబాద్ ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజి ద్వారా ఉద్యోగాన్ని కోరుతున్న అభ్యర్థుల సంఖ్య 20,690.

(యు-పి-బి)

గోవాకు ఎగుమతి నిర్బంధాలు

కొందరు భారతీయ వ్యాపారుల కుటిల యత్నం

బెల్గాం, ఫిబ్రవరి 16

భారతదేశంలోని పోర్చుగీస్ స్థావరాలకు అవసర వస్తువులు చేరకుండా భారత ప్రభుత్వం విధించిన నిర్బంధాల విషయం చేయుటకు భారత దేశంలోని కొందరు వ్యాపారస్తులు ప్రయత్నిస్తున్నందున గోవన్ జాతీయవాదులు తీవ్ర అసంతృప్తిని ప్రకటిస్తున్నారు.

ఈ వ్యాపారస్తులు తమ సామగ్రిని తూడెక్ మరియు తదితర పోర్చుగీస్ స్థావరాలకు ఎగుమతిచేసి అక్కడినుండి వాటిని గోవాకు తరలుపుతున్నారు.

వస్త్రాలు, పొగాకు, కూరగాయలు ఇతర వస్తువులుగల ఒక స్టీమర్ నిన్నటి దినం తూడెనుండి మార్మొగోవాకు వచ్చినది.

ఇవన్నీ భారత దేశపు సాంకేతికం ఇవి ఇంత అధికమోతాదులో వంపబడినపక్షదా అంటే ఇంకో నాలుగు నెలలవరకు వీటికి అవసరంకలుగబోదు.

(యు.పి.బి)

వాస్తవికశక్తి బాంబులు కాదు

మహాత్మాగాంధీ సిద్ధాంతానికి బౌల్సు ప్రశంస

హయిద్రాబాదు, ఫిబ్ర 16

వాస్తవానికి శక్తి బాంబులు ప్రజలేనని ఎంతో కాలంక్రితం మహాత్మా గాంధీ కనుగొన్న విషయం యిప్పుడు ప్రపంచ ప్రభుత్వాలకు తెలియనస్తున్నదని ఇండియాలోని మాజీ అమెరికా రాయబారి చెస్టర్ బౌల్సు నేడిక్కడన్నారు. సామాన్య మానవుని అవసరాలు మంచి జీవనపరిస్థితులని, అవి యుద్ధంపైగాక శాంతిపై ఆధారపడి యుండాలని బౌల్సు అన్నారు.

ప్రపంచదేశాలు విజ్ఞానవంతంకావడంవలనగాక యుద్ధభయాన్ని అవి గుర్తించడంవలన యుద్ధమునేది విరమదని బౌల్సు అన్నారు. 20,30 సంవత్సరాలకూ యుద్ధంలేకుండా ఉంటే ప్రపంచదేశాలు తమ అంతరంగిక సమస్యలన్నిటినీ పరిష్కరించుకో గలవు. ప్రపంచం గాంధీజీ పద్ధతులలో శాంతిని సాధించగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

(యు-పి-బి-)

అధిక జనాభాకు అధికాహారోత్పత్తే మార్గం

కమ్యూనిటీ ప్రాజక్టులు ఇండియా భవిష్యత్తుపై ప్రభావాన్ని వేస్తాయని చెస్టర్ బౌల్సు

హైదరాబాద్, ఫిబ్ర 16

ఇండియాలోని మాజీ అమెరికా రాయబారి మిస్టర్ చెస్టర్ బౌల్సు నేటి మధ్యాహ్నం హైదరాబాదు కాన్సులేటు అంతకుముందు పత్రికా ప్రతినిధుల సమావేశం జరిపినప్పుడు భారత దేశంలో పెరిగిపోతున్న జనాభానవాలను ఎదుర్కొనడానికి గాను ఆహార ఉత్పత్తిని హెచ్చించడ కొక్కటే మార్గమన్నారు. ప్రస్తుతం భారతదేశంలోని వ్యవసాయం లాభదాయకంగా లేదన్నారు. దూరప్రాచ్యంలోకూడ పంట ఉత్పత్తి అధికంగా ఉండేది. ఆధునిక సేద్యపు పద్ధతులు ప్రయోగించడం వలన, ఎరువులవాడకం వలన భారత దేశంలో ఆహారోత్పత్తి రెట్టింపు కాగలదు.

ప్రస్తుతం కమ్యూనిటీ ప్రాజక్టుల పరిశీలన నిమిత్తం భారతదేశంలో అనధికార పర్యటన జరుపుతున్న చెస్టర్ బౌల్సు కమ్యూనిటీ ప్రాజక్టులు ప్రజల అవసరాలకు తగిన ఆహారాన్ని ఉత్పత్తి చేయగలవన్నారు. విద్య, ఆరోగ్య రూపంలో ఉత్తమ జీవన పరిస్థితుల్ని కలిగిస్తే గ్రామస్థులు తమ కొనుగోలు శక్తిని హెచ్చించడానికి రోకళ్ళు పంటలు పండించగలరన్నారు. వారికొనుగోలుశక్తి పెరిగితే దానితోపాటు నిరుద్యోగం చాలవరకు తొలగిపోతుంది. కమ్యూనిటీ ప్రాజక్టులలో పెరిగిపోతున్న నిరుద్యోగసమస్య నివారణకు ఏమీ జరగకున్నా ప్రజల మూలధనసమస్య పరిష్కరించబడిన తరువాత అదనపు వస్తుందనే ఆశాభావాన్ని బౌల్సు వెలిబుచ్చారు. ఇతోధిక ఫలితాలను సాధించడానికి 15 సంవత్సరాలు పడుతుంది. ఇది ప్రశాంతంగా జరగదు. చక్కని ప్రారంభం చేయాలి. జరిగిన దానికి అతడు ప్రకటిస్తారు. కొన్ని గ్రామాలలో జరిగినకృషి చాలప్రోత్సాహకరంగా వుంది. గ్రామస్థులు తమ జీవనపరిస్థితుల్ని అభివృద్ధిచేసుకోవాలనే దృఢ నిర్ణయంతో నున్నారు. ఆహారోత్పత్తి 10 శాతం పెరిగింది. పాఠశాలలు, తిన్నటి కన్నీరులు, రోడ్లు నిర్మించబడినవి. గ్రామాలలో పెంట తొలగించబడింది. ఇప్పుడవి పరిశుభ్రంగా ఉన్నవి. పరస్పర సౌకర్యాలు కల్పించబడినవి. గ్రామస్థులు తమ స్వంతయిండ్లను నిర్మించుకొన్నారు.

ప్రపంచమంతటా యుద్ధఫలితాలను అందరూ గుర్తెరిగినందున పెద్దయుద్ధం వస్తుందని తాను భావించడం లేదని బౌల్సు అన్నారు. నేడు ప్రతిదేశం విశ్వర్యవడంలో దేశనిర్మాణంలో నిమగ్నమై ఉన్నదన్నారు. "రష్యా, చైనా ప్రజలు ఈ మార్పును గమనించగలరని ఆశిస్తున్నాను. ప్రశాంతమైన శాంతి గాక కలతతోకూడిన శాంతి ఉండగలదు" అని ఆయనన్నారు.

అమెరికాను గురించి ప్రస్తావించి తన దేశంలో పెట్టుబడిదారి విధానం లేదని ఆయనన్నారు. నూతన పరిశ్రమల అభివృద్ధికి, ధరల్ని తగ్గించడానికి పన్నులు పునఃపరిశీలించబడగలవన్నారు. ధరలు పెరిగిపోకుండా ఇండియాలోకూడ అదేవిధానం అవలంబించబడగలదనే ఆశాభావాన్ని బౌల్సు వెలిబుచ్చారు.

కమ్యూనిటీ ప్రాజక్టు ప్రాంతాలలో పర్యటించిన తరువాత ఇండియాలోని పెద్ద నదీలోయ అభివృద్ధి పథకాలను పరిశీలిస్తానని ఆయనన్నారు. ఈ ప్రాజక్టులు మంచి పెట్టుబడి. కొనసామాన్య ప్రజలు వాటి ప్రాముఖ్యాన్ని గమనించలేదు. ఈ ప్రాజక్టులు భారతదేశ భవితవ్యంపై గొప్ప ప్రభావాన్ని కలిగియున్నవి.

హైదరాబాదునుండి తాను ఢిల్లీకివెళ్ళి అక్కడినుండి కలకత్తామీదుగా బర్మా వెడుతానని బౌల్సు అన్నారు. తరువాత తుర్కీ ఇండియా వస్తానన్నారు. వివిధ రాష్ట్రాలలోని వివిధ కమ్యూనిటీ ప్రాజక్టుల అభివృద్ధిని పరిశీలించడం ఆయన ఆశయం.

హరిజనేతరులలో హృదయ పరివర్తన

శంకర్‌దేవ్ వివరణ

హయిద్రాబాదు, ఫిబ్ర 15

హయిద్రాబాదు సాంఘిక సేవల ఉపమంత్రి శ్రీ శంకరదేవ్ దళిత జాతీయసంఘ కార్యకలాపాలను వివరిస్తూ అనేక ప్రాంతాలలో హరిజనుల పట్ల హరిజనేతరులలో హృదయ పరివర్తన కలిగినదని అన్నారు.

వివిధ జిల్లాలలో పర్యటించి వచ్చిన శ్రీ శంకర్‌దేవ్ యింకా యిలా అన్నారు.

"హరిజనులపట్ల హరిజనేతరులలో సుహృద్భావం గురించి ప్రశంసించే స్థితిలో ఉన్నాను" అన్నారు. వర్ణరహిత సమాజభావం రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా రూపొందించబడ గలదన్నారు.

విస్తృత పర్యటనానంతరం 7 జిల్లాశాఖలు వరంగల్, ఖమ్మం, బీదర్, నాందేడు, పర్భనీ, తూర్పు ఆదిలాబాదు, నిజామాబాదులలో తెరవబడినవి. హయిద్రాబాదు నగరంలో వార్డులు బస్తీలలో 15 శాఖలు తెరవబడినవి. మరో 15 రోజులలో సుల్తాన్బజార్, మహబూబ్‌నగర్. హయిద్రాబాదులలో జిల్లా శాఖలు తెరవబడుతవి. నికిందరాబాదు, లాలగూడ బోలారంలలో వార్డు మరియు బస్తీ శాఖలుకూడా ఫిబ్రవరి 19వ తేదీన తెరవబడగలవు. మహాశివరాత్రి రోజున [ఫిబ్రవరి 20] గుల్బర్గాజిల్లా యనుండిలో హరిజన సమావేశం జరుగుతుందని మంత్రి అన్నారు.

మరో రెండు మాసాలలో రాష్ట్రమంతటా ఈ సంఘం వ్యాపించగలదని దీనివలన కాంగ్రెసుకు బలం సిద్ధపడగలదని శ్రీ శంకరదేవ్ అన్నారు.

స్థానిక స్వపరిపాలన పునరుజ్జీవితం చేయబడవలెనని

ఎస్. కె. పాటిల్

పూనా, ఫిబ్ర 16

దేశమండలి స్థానిక స్వపరిపాలనను పునర్నిర్మాణం చేయుటకు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో తగిన అవకాశం కల్పించబడవలెనని బొంబాయి ప్రదేశ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు ఎస్. కె. పాటిల్ ఇక్కడ ఉద్ఘాటించారు.

శ్రీ పాటిల్ స్థానిక స్వపరిపాలనకు పునరుజ్జీవనాన్ని కలిగించవలసి ఉన్నదని అన్నారు. దీనికి తొలి పంచవర్ష ప్రణాళికలో తగిన ప్రాధాన్యం ఇవ్వబడలేదు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనూడా ఈ విషయం విస్మరింపబడిన ఆత్మ విధ్వంసకరం కాగలదు అని అన్నారు శ్రీ పాటిల్.

(యు-పి-బి-)

కైరోలో భారత ప్రధాని

ఈజిప్టు ప్రధానిచే ఘన స్వాగతం

కైరో, ఫిబ్ర 16

భారత ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడికి వచ్చారు. వీరిని ఈజిప్టు ప్రధాని కర్నల్ నాసర్ విదేశాంగ మంత్రి భోజి ఈజిప్టు మంత్రివర్గ ఇతరసభ్యులు రెవల్యూషనరీ కౌన్సిల్ సభ్యులు ఇక్కడి భారత రాయబారి నవాబ్ అలీయావర్‌జంగ్ ఆహ్వానించారు.

నెహ్రూ ఇక్కడ రెండురోజులు ఉంటున్నారు. కర్నల్ నాసర్‌తో అంతర్జాతీయ సమస్యలపై చర్చింతకలరు.

(యు-పి-బి-)

బాలల చలన చిత్రోత్సవం

హయిద్రాబాద్, ఫిబ్రవరి 16

ఇండియాలోని భారత రాయబారి ఎం. మెష్నికోవ్ యీనెల 19 వ తేదీన స్థానిక ఎజ్రావిషన్ థియేటర్‌లో బాలల చలనచిత్రోత్సవాన్ని ప్రారంభిస్తారు. ఇండో సోవియట్ సాంస్కృతిక సంఘం స్వర్ణోత్సవ జరిగే యీ ప్రారంభోత్సవ సందర్భంగా శ్రీ వి. కె. ధాగే బాలలకొరకు తెచ్చిన ఫిల్ములు ప్రదర్శింపబడగలవు.

మెష్నికోవ్ 19 వ తేదీనవచ్చి 20 న అంజంతా, ఎల్లోరాలకు వెళ్ళుతారు.

తిరుకొచ్చిలో కాంగ్రెస్ మంత్రివర్గం

అధికారంలోకి రావడానికి పి.ఎస్.పి., కమ్యూనిస్టులు కారణమని విమర్శ

తిరువేంద్రమ్, ఫిబ్ర 16

తిరువాన్కూర్ కొచ్చిన్ రెవల్యూషనరీ సోషలిస్టుపార్టీ నాయకుడు ఎస్. శ్రీకంఠనాయర్ రాజప్రముఖు పట్టం తానుపిచ్చి నలహాను అనుసరించి శాసన సభను రద్దుచేసి క్రొత్తగా ఎన్నికలను జరిపించకపోవడం న్యాయానుకూలంగా లేదని అన్నారు.

కాంగ్రెస్ ఈరాష్ట్రంలో తిరిగి అధికారంలోకివచ్చుటకు ప్రజా సోషలిస్టుపార్టీ కమ్యూనిస్టుపార్టీ రెండూ సమానంగా బాధ్యత వహించవలసి ఉంటుందని కమ్యూనిస్టుపార్టీ అవిశ్వాస తీర్మానంపై తటస్థంగా ఉండక పోతే రాజప్రముఖు ఈ విధంగా వ్యవహరించిఉండకపోయే వాడనని ఇతను అన్నాడు. ప్రస్తుత కాంగ్రెసు మంత్రివర్గం బడ్జెటు సమావేశముగిసే వరకు గూడా ఉండజాలదని శ్రీకంఠనాయర్ విశ్వసిస్తున్నారు.

యు-పి-బి

భారతదేశ జల విద్యుచ్ఛక్తి

విదుమిలియన్ కిలోవాట్ల వరకు పెంచవచ్చునని సీవర్ ప్రకటన

కలకత్తా, ఫిబ్ర 15

భారతదేశంలో ప్రస్తుతం నిర్మాణములో ఉన్న హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజక్టుల పరిశీలిస్తున్న యు. కె. ప్రముఖ హైడ్రో ఎలక్ట్రిక్ ఇంజనీర్ సి.డబ్ల్యు. సీవర్ భారతదేశం రాబోయే కాలంలో తన జలవిద్యుచ్ఛక్తిని ఐదు మిలియన్ కిలోవాట్లవరకు పెంచుకొనగలదని ఇక్కడ ప్రకటించారు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ బెంగాల్ కేంద్ర సమావేశంలో ప్రసంగిస్తూ భారత జలశక్తి 40 మిలియన్ల కిలోవాట్లుండగలదని అంచనావేయబడినదని ఇది కెనడా ఎలక్ట్రికశక్తి కన్నా అధికమని తెలిపారు.

'కెనడాలో ప్రస్తుతం భారతదేశంలో కన్నా పదింతలు విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయబడుతున్నది. భారతదేశములో జలశక్తిని ప్రయోజనకరంగా అభివృద్ధిపరచవలసిఉన్నది. విద్యుచ్ఛక్తివల్ల పరిశ్రమలు అభివృద్ధిచెందగలవు. రవాణాసౌకర్యాలను పెంపొందింపవచ్చును" అని అన్నారు.

యు పి-బి

వివిధ దేశాలలో నేరాల సంఖ్య

కొత్తఢిల్లీ, ఫిబ్ర 16

ప్రపంచపు మిగతా దేశాలకన్నా భారతదేశమందు నేరముల సంఖ్య తక్కువగా ఉన్నది. 1952 సంవత్సరములో భారతదేశంతోసహా ప్రపంచపు 34 దేశములందు జరిగిన నేరముల సంఖ్య ఇక్కడ ఇవ్వబడుతున్నది.

అంతర్జాతీయ క్రైమ్ పోలీస్ కమీషన్ జనరల్ సెక్రటేరియటు సేకరించిన వివరములు ఈ విధంగా కలవు. భారతదేశం 165 టర్కీ 246 ఇటలీ 408 యు.ఎస్.ఏ. 1322 యు.కె. 1312 ఫ్రాన్సు 1484 జపాన్ 1605 పశ్చిమజర్మనీ 2992.

(యు-పి-బి)

గోవా ఉపక్త ప్రజలచే ప్రతీకార చర్యలు

పోలీసులపై దాడిచేసి ఆయుధాలు లాగుకొనుట

బెల్గాం, ఫిబ్ర 16

అమాయకులగు గోవా ప్రజలమీద పోర్చుగీసు అధికారులు జరుపుతున్న దౌర్జన్య చర్యలు జాతీయవాదులను ఉద్రేకపరచి వారు తీవ్రవర్తనులను అవలంబించేలా చేస్తున్నవని ఇటీవలి సంఘటనలు రుజువుచేస్తున్నవి.

గోవాయొక్క వివిధ భాగాలనుండి హింసాచర్యలకు సంబంధించిన సమాచారాలు అందుతున్నవి. ఆనన్‌సోరాలోని బోకాలిమ్ మహాల్‌లో గత పదకొండవ తేదీన కొందరు పోర్చుగీసు విధానాన్ని విమర్శించగా పోలీసులు వారిపైదేయదేయుకొన్నారు. దీనిమీదట ఇద్దరు కాన్‌స్టేబుల్‌లను ప్రజలు పట్టుకొని చితకకొట్టి వారివద్దగల రివాల్వరులను గుండ్లాని ఎంపించారు. గాయపడిన పోలీసులు తర్వాత హాస్పిటల్‌లో చేర్చబడినారు. యిదే విధంగా టోర్‌నెమ్‌లోని మరాటీ టోర్నేవద్ద గల కస్టమ్స్‌పోస్టుపై కొందరిచే దాడి చేయబడినది. డ్యూటీపైనున్న ఇద్దరు గార్డులు హింసింపబడినారు. వీరివద్ద గల ఆయుధాలు లాగుకొనబడి, వారి చేతులలోనే వారివద్దగల యూనిఫారమ్‌లు చిదిపించి చేయబడినవి. దాడి చేసినవారు నాకాలోని అన్ని రికార్డులను తగులబెట్టి ధ్వంసంచేశారు. ప్రజలను ఎదిరించిన ఒక గార్డును బాగా ప్రహారాలు తగిలినవి. అతనిని చెట్టుకు బిగించి కట్టివేయబడినాడు. ఈ సంఘటనలలో అనుమానింపబడి ఎనముందురు అరెస్టుచేయబడినారు.

మాపుకాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని పోర్చుగీసు అనుకూల భావాలుగల ఉపాధ్యాయుడు వాసుదేవ బోడ్కేపై గత రాత్రి నలుగురు దాడిచేసి బుద్ధిచెప్పారు. ఇరిని దేహశుద్ధి చేయబడింది.

(యు-పి-బి)

పోర్చుగీస్ స్థావరాల లోనియూరోపియన్ జడి జ మార్ గోవానుండి క్వింజోకు బదలీ

బెల్గాం, ఫిబ్ర 16

భారతదేశంలోని పోర్చుగీసు స్థావరాలు గోవా, డామన్, డయ్యాలలో గల ఒకేఒక యూరోపియన్ పోర్చుగీసు జడ్జి జాన్ రాల్ సీజా ఉదారభావాలను ప్రజాస్వామ్య దృక్పథాన్ని కలిగియుండి జాతీయవాదులపట్ల సానుభూతిని ప్రదర్శించినందునశిక్షగా ఇతను మార్మోగోనుండి పోర్చుగీస్ ఆఫ్రికాలోని క్వింజ్‌కు మార్చబడినాడని తెలుసున్నది. పోర్చుగీస్ సామ్రాజ్యంలో క్వింజ్‌కు అండమాన్ ద్వీపంగా భావించవచ్చును.

[యు-పి-బి]

ఫార్మోజా సమస్య

బ్రిటిష్ మంత్రివర్గం చర్చ

లండన్, ఫిబ్ర 16

బ్రిటిష్ ప్రధాని గృహంలోమంత్రివర్గ సమావేశంజరిగి ఫార్మోజా సమస్య చర్చింపబడినది. బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఇంకా ఈసమావేశంలోఆర్థిక విషయాలు సైనిక అంచనాలు పరిశీలింపబడినవి. బ్రిటిష్ పార్లమెంటులో ఏప్రిల్ ప్రారంభంలో బడ్జెటు చర్చింపబడగలదు.

[యు.పి.బి]

మధ్యభారత్ ముఖ్యమంత్రి రాజీనామావార్త అసత్యమని వివరణ

ఇందోర్, ఫిబ్ర 16

మధ్యభారత్ ముఖ్యమంత్రి శ్రీ మిశ్రీలాల్ గంగవాల్ ఈ నెల ఇరవై తేదీన తాను రాజీనామా ఇవ్వనున్నటుల ప్రచారమైన వార్తను ఖండించారు.

శ్రీ గంగవాల్ ఒక ప్రెస్ ఇంటర్వ్యూలో ఇలా తెలిపారు. నా రాజీనామాగురించి ప్రచారం చేయబడిన వార్త నిరాధారమైనది అసత్యమైనది. ఈ వార్తను ఖండించుట కొనకుండా వార్తసంస్థలు ప్రచారంచేయుట కోడదీయం. సమీప భవిష్యత్తులో మీమంత్రివర్గంలో ఏమైనా మార్పులు జరుగగలవా అని ప్రశ్నించగా ఆ విషయం తమకు తెలియదని అన్నారు.

హైద్రాబాదు రాష్ట్ర వివరాలు

కాంగ్రెసుశాసనసభాపార్టీచే పుస్తక ప్రచురణ

హయిదరాబాదు, ఫిబ్ర 16

హయిద్రాబాదు శాసనసభా కాంగ్రెసు పార్టీ హయిద్రాబాదు రాష్ట్ర వివరాలపై ఒకదిన్న పుస్తకాన్ని వెలువరించింది. గీడీనిలో అభివృద్ధి పనులలో ప్రభుత్వం సాధించినవి, రాష్ట్రముఖ్యాంశాలు అన్నీ చేరిఉన్నవి

ఈ పుస్తకానికి పార్టీప్రధానకార్యదర్శులు మహ్మద్ మూనవీ, రుద్రప్పలు పీఠికవ్రాస్తూ ఈ పుస్తకం సంపూర్ణమైనది కాదనీ, అవసర సమాచారాన్ని ఇవ్వడానికి ప్రయత్నించినదనీ పేర్కొన్నారు.

కాంగ్రెసు శాసనసభాపార్టీనాయకుడు శ్రీ బి. రామకృష్ణారావుగారు ఒక సందేశంయిస్తూ ఈ ప్రచురణను ఆహ్వానిస్తూ "సరియైనమార్గంలోనుంది ప్రారంభము" అని పేర్కొని సభ్యులకు సిఫార్సుచేశారు.

ఈ పుస్తకంలో విలువయిన సమాచారంవుంది. రాష్ట్రాన్నిగురించి తెలుసుకొనగోరువారికి ఇది ఎంతయూ ఉపయోగకరం.

చెస్టర్ బౌల్స్

ములుగు కమ్యూనిటీ ప్రాజెక్టు సందర్శన

హయిద్రాబాద్, ఫిబ్ర 16

మాజీ అమెరికారాయబారి చెస్టర్ బౌల్స్ వరంగల్ జిల్లాలోని ములుగు కమ్యూనిటీ ప్రాజెక్టులో పర్యటించి హయిద్రాబాదుకు తిరిగి వచ్చారు. అక్కడాయన 12 గ్రామాలలో పర్యటించి అక్కడ సాధింపబడిన ఫలితాలకు తన్మయులైనారు- అయనవెంట రాష్ట్ర డెవలప్‌మెంటు కమీషనర్ జహీర్ అహ్మద్ ఉన్నారు.

నేడు అయన హిమాయత్ సాగర్‌లోని గ్రామస్థాయి కార్యకర్తలశిక్షణ కేంద్రాన్ని సందర్శించి మధ్యాహ్నం జయలుదేరి హైద్రాబాదు వెళ్లిపోయారు.

జీవనస్థాయి అభివృద్ధి

భారతీయులకు చెస్టర్ బౌల్స్ సూచనలు

హయిద్రాబాద్, ఫిబ్ర 16

భారతీయులు జీవనస్థాయిని పెంపొందించుటలో దానికి మాజీ అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ మూడు సూచనలు చేశారు.

అవి: కష్టించి పని చేయడంలో శిక్షణ, వరవతి సౌకర్యాలను పెంపొందించడం, యజమానికీ-పనివారికీమధ్య మంచిదనుబంధాలను ఏర్పాటుచేయడం ఇవి నేటి అమెరికా జీవనంలోనిముఖ్యాంశాలని ఆయనన్నారు. యు-పి-ఐ

నిజాం నవాబుకు భార్యా వియోగం

67వ ఏట దుల్హాన్‌పాషా సాహెబా మరణం

హైద్రాబాద్, ఫిబ్ర 16

హైద్రాబాద్ రాజప్రముఖ్ నిజాం నవాబు భార్య దుల్హాన్ పాషా సాహెబా ఐదేండ్లవ్యాధిగ్రస్తత అనంతరం నిన్న రాత్రి 8-30 గంటలకు ఈడెన్ గార్డెన్సులోని అధికార గృహంలో మరణించింది.

67 సంవత్సరాల వయస్సుగల ఈమె బీరారు యువరాజా నవాబ్ ఆజాంజా బహదుర్, నవాబ్ మోజంజా బహదుర్‌ల తల్లి.

గత 5 సంవత్సరాలుగా ఆమె యితర ప్రపంచంతో సంబంధాలు తగ్గించి జబ్బుతో పడివుంది.

నిజాంనవాబు తన భార్య ప్రక్కనే ఉన్నారు. నేటి ఉదయం ఆమె మనుమరు లిరువురు, యితర బంధువులు, అధికార అనధికార ప్రముఖులు ఈడెన్ గార్డెన్సుకు వెళ్ళి తుదిసారిగా ఆమె దర్శనం చేసుకొన్నారు. ట్రాఫిక్‌ను అదుపులోపెట్టడానికి ఐ.జి.పి. శివకుమార్‌లాల్, నగర పోలీసు కమీషనర్ సి రంగస్వామి అయ్యంగార్ రాజభవన్‌కు వెళ్ళి ఏర్పాట్లు చేశారు.

అంత్యక్రియలు మధ్యాహ్నం జరిగింది. ఈడెన్ గార్డెన్సు నుండి రాజభవన్‌కు ఎదురుగా వున్న జూబెరునీసీదుకు ఆమె భౌతిక కాయం మధ్యాహ్నం 12-15 గంటలకు తీసికెళ్ళింపులో తీసుకొని రాబడింది.

రాజప్రముఖ్, నిజాం మనుమరు, బీరారు యువరాజా-నవాబ్ మోజంజా బహదుర్ ఆరోగ్యమంత్రి నవాబ్ మెహిదీ నవాజ్ జంగ్, చీఫ్ సెక్రటరీ శ్రీ పి.వి.ఆర్. రావు, నవాబ్ షైన్‌యార్‌జంగ్ బహదుర్, నవాబ్ దీన్ యార్‌జంగ్ బహదుర్, నవాబ్ రహమత్ యార్‌జంగ్ జూబెలీ సమాధిదుకు నడిచి వెళ్ళారు.

సమాధివద్ద అంత్యక్రియలు మధ్యాహ్నం 1-35 కు జరిగినవి.

ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు అస్వస్థులై ఉన్నందున ఆయన అంతరంగిక కార్యదర్శి శ్రీ కామేశ్వరరావు ఆయన తరఫున హాజరైనారు.

భారత వైమానిక దళం

రక్షణమంత్రి కట్జూబోధ

కాన్పూర్, ఫిబ్ర 16

భారత రక్షణ మంత్రి డాక్టర్ కైలాసనాథకట్జూ ఇక్కడ భారత వైమానికుల ఉద్దేశించి మాట్లాడుతూ భారత యూనియన్ సరిహద్దుల రక్షించడం మాత్రమే మీపనిగా భావించరాదని ప్రపంచ శాంతి పరిపోషణకు కూడా మీరు తమ పాత్రనిర్వహించవలసి ఉన్నదని నూచించారు.

శ్రీ కట్జూ దేశ స్వాతంత్ర్యానంతరం విమానబలం బాధ్యతలు పెంచినవని ఇప్పుడు ఇది ప్రజల దళమని అన్నారు. యు-పి-ఐ-

బ్యాలెట్ పెట్టెలు భవిష్యత్తును తేలుస్తాయి

గవర్నర్ త్రివేది వివరణ

కర్నూలు, ఫిబ్ర 16

తటస్థ ఆంధ్ర గవర్నర్ వెల్దుర్తికి ఎన్నికల పర్యవేక్షణకై వెళ్ళిన పుడు కాంగ్రెసు నామినీని ఈ ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థి గెలువగలడో? అని ప్రశ్నించారు.

ఈ కాంగ్రెసు అభ్యర్థి కాను గెలువగలనని కాని లేక ప్రత్యర్థిపక్షపు అభ్యర్థి గెలువగలడనిగాని చెప్పలేక పోయినారు. ఎవరు గెలిచేది ఓటిపోయేది అంతా భగవదధీనమని గవర్నర్ ప్రశ్నకు సమాధానమిచ్చాడు.

గవర్నర్‌కు సమాధానం నచ్చలేదు. యి గెలిచేది బ్యాలెటు పెట్టెలు చెప్పగలవు అని అన్నారు శ్రీ తివేది.

గవర్నర్ ధోన్ నియోజకవర్గానికి వచ్చినప్పుడు ప్రిసైడింగు ఆఫీసర్ తడబడడమూ పోలింగు బూత్‌లోకి వెళ్ళి వస్తున్నాడని ఒకరు కంప్లయింటు చేశారు. పోలింగును ఇన్‌స్పెక్టు చేస్తుండటం ఆఫీసర్ పని అని ఎందుకనగా బ్యాలెటు పెట్టెలలో ఓటర్లు కొందరు ఒకొక్కప్పుడు అవాంఛనీయమైన పదార్థాలు వేస్తుండటం జరుగుతుందని అట్టివి జరుగకుండా చూడటానికి ఈ ఇన్‌స్పెక్షనని తెలిపారు గవర్నర్.

ధోన్ నియోజకవర్గంనుండి వెళ్ళిపోయేప్పుడు గవర్నర్ ప్రతి ఒక్కరికి మంచిని ఆశించారు. ఎవరికి వారికి తగ్గ అదృష్టం వుంటుందని అన్నారు.

(యు-పి-ఐ-)

ఔరంగాబాద్ పట్టణాభివృద్ధి

రాష్ట్రమంత్రికి కేంద్రమంత్రి లేఖ

ఔరంగాబాద్, ఫిబ్ర 16

కేంద్రప్రభుత్వ డిప్యూటీ హోంమంత్రి శ్రీ బి.ఎన్. దాతార్ రాష్ట్రప్రభుత్వ స్థానిక స్వపరిపాలనామంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటేకు ఒక లేఖ వ్రాస్తూ పట్టణ కమిటీ తయారుచేసిన ప్రణాళిక ననుసరించి ఔరంగాబాద్ నగరాన్ని రూపొందించడానికిగాను సత్వర చర్యలు గైకొనాలని కోరారు.

హైద్రాబాద్ ప్రభుత్వం తరఫున తను అన్ని యివ్వాలని కేంద్రమంత్రి సూచించారు. ఈ విషయమై ప్రభుత్వానికి సూచన చేయవలసిందిగా శ్రీ దాతార్ మునిసిపల్ అధ్యక్షునికి సూచించారు.

సిల్లోడ్ తాలూకా శివనగ్రామస్థులు శివనగుండి అజంతాకు రోడ్డు నిర్మించడానికి రు. 10,000 సేకరించారు.

డా॥ సురేశ్ చంద్ర ఎం.పి. గత 15 రోజులలో ఔరంగాబాద్ నియోజకవర్గంలో పర్యటించారు. కాంగ్రెసువట్ల ప్రజలకు చాలా ఆసక్తి ఉన్నదని ఆయన గమనించారు.

ఇండియా-జపాన్ వైమానిక ఒప్పందం

బొంబాయి, ఫిబ్ర 16

ఇండియా జపాన్‌లమధ్య కొంతకాలంనుండి నిలచిఉన్న పరస్పర వైమానిక ఒప్పందంపై కొన్నాళ్ళలో సంతకం జరుగగలదని తెలుస్తున్నది.

యు-పి-ఐ-

6మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి

దేశంలోనే వినియోగ పడగలదని వివరణ

కొత్తఢిల్లీ, ఫిబ్ర 16

ద్వితీయ పంచవర్షప్రణాళిక అంతం వరకు భారతదేశం ఉత్పత్తి చేయగల ఆరు మిలియన్ల టన్నుల ఉక్కు దేశంలోనే ఉపయోగపడగల అవకాశం కలదని అభిజ్ఞవర్గాలు సూచిస్తున్నవి.

ఈ ఉక్కును ఉపయోగించుకొనుటలో అగ్రత్వం వహించవలసిన భారతీయ రైల్వేలు. ఒకమైలు కొత్త రైల్వే లైనును నిర్మించాలంటే అందుకు 450 టన్నుల ఉక్కు కావాలి. ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో 3 వేలమైళ్ళ రైల్వే లైను నిర్మింపబడగలదు. ఈ మూడు వేలమైళ్ళ రైల్వే లైను అనగా ప్రస్తుతం గల భారత రైల్వే లైనులలో పదవ భాగము. ఇప్పటి రైల్వే లైనులు పది సంవత్సరాలలో నిర్మింపబడినవి. ఇక మూడవ పంచవర్ష ప్రణాళికలో ఉక్కు ఉత్పత్తి ఇంకా పెరిగినను అది దేశంలోనే ఉపయోగించుకొనబడగలదు.

(యు పి ఐ)

రోర్‌ఖేలా ఉక్కు కర్మాగారం

ఫైనల్ ప్రాజెక్టు రిపోర్టు పరిశీలన

కొత్తఢిల్లీ, ఫిబ్ర 16

భారతదేశానికి కొన్నాళ్ళ క్రితం వచ్చిన చీఫ్ టెక్నికల్ అడ్వైజర్ డా॥ హెచ్. జె. క్లిన్గర్, హిందుస్తాన్ స్టీల్ లిమిటెడ్ సలహాదారులు సిద్ధం చేసిన రోర్‌ఖేలా స్టీల్ వర్క్సు ఫైనలు ప్రాజెక్టును సవివరంగా స్క్రూటినీ చేశారు.

వర్క్సుపై రిపోర్ట్ సాధులకు సంబంధించిన వివరములతో గత జనవరి ఆఖరువరకే ఫైనల్ ప్రాజెక్టు నిశేదిక టెక్నికల్ సలహాదారులచే సమర్పింపబడినది.

యు.పి-ఐ

పశ్చిమ బెంగాల్ బడ్జెటు

1955-56 సంవత్సరంలో రు. 1712 లక్షల లోటు

కలకత్తా, ఫిబ్ర 16

1955-53 సంవత్సరపు పశ్చిమ బెంగాల్ బడ్జెటు రు. 171261 వేల కొరతను చూపుతున్నది.

ఈ బడ్జెటు అంచనాలు నిన్న మధ్యాహ్నం రాష్ట్రఅసెంబ్లీలో పంపిణీ పొందింపబడినవి. తర్వాత ఇవి లేజిస్లేటివ్ కౌన్సిల్‌లో సూడా ప్రతి పొందింపబడినవి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి బి.సి. రాయ్ ఆర్థిక శాఖనుసూడా తానే కలిగిఉన్నాడు.

రెవెన్యూ అకౌంటు కాక మిగతా పద్దులలో రు. 97464 మిగులు కాన్పిస్తున్నా సాముదాయకంగా రు.73777 వేల కొరత కాన్పింపగలదు.

1955-56 సంవత్సరంలో చూడబడుతున్న రెవెన్యూ ఆదాయం రు. 457591 వేలయితే వ్యయం 628832 వేలు.

యు పి-ఐ-

ఇండియాలో పైపుల ఉత్పత్తి కర్మాగారం

1955 ఆఖరు నుండి 80 వేల టన్నుల ఉత్పత్తి

కలకత్తా, ఫిబ్ర 16

టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ, స్టీవార్ట్సు అండ్ లాయర్స్ కంపెనీ శెమ్షద్‌పూర్‌లో ఒక మిల్లును నిర్మిస్తున్నది. ఈ మిల్లులో జి.ఎల్. పైపులు, డబ్ల్యు.ఐ. పైపులు భారతదేశమునకు అవసరమైన సైజులలో ఉత్పత్తి చేయగలవు. ఇది విడాదికి 80 వేల టన్నుల పైపుల ఉత్పత్తిచేయగలదు. 1955 ఆఖరులో ఇది ఉత్పత్తిని ప్రారంభింపగలదు. 1957 లో ఈ కర్మాగారం పూర్తి ఉత్పత్తిని ప్రారంభింపగలదు. అప్పుడు భారతదేశం పైపుల విషయంలో స్వయంపోషకతను సాధింపగలదు.

యు-పి-ఐ.

వాడేయ్యవ్యాపారరాయి

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు (కర్నూలు రోడ్లు)

హైదరాబాద్ 16-2-1955

120 శేర్ల పల్లా ఒక్కంటికి	
పత్తి	90-0-0 145-0-0
పెసర్లు	22-0-0 24-8-0
శెనగపప్పు	31-0-0 35-0-0
గింజలు	33-0-0 36-0-0
హంజిగుల్లకొత్తది	34-0-0 36-8-0
సాంబర్లు	45-0-0 56-0-0
నూనెలు	18-0-0 23-0-0
గోట్టె బియ్యం	30-0-0 30-8-0
కందులు పెద్దవి	20-9-0 24-4-0
కందులు చిన్నవి	19-0-0 19-8-0
మినుములు	29-0-0 32-0-0
లంకలు	17-11-0
సెనగలు	23-0-0 23-2-0
ఆలవలు	13-0-0 13-4-0
బెల్లం	23-0-0 24-0-0
తెల్లజొన్నలు	20-0-0 24-0-0
మిరపకాయలు	90-0-0 102-0-0
ఉల్లిగడ్డ కొత్తది	6-0-0 12-0-0
చింతపండు	26-0-0 36-0-0
జీలకర్రలు	26-0-0 27-8-0
తెల్లనువ్వులు	48-0-0 58-0-0
ఇలాతిపలుకు చిన్నది (నం॥1కి)	32-0-0
బోధన్ శక్కరి (నం॥1కి)	86-8-0
ఆముదాలు	27-4-0
పెద్ద కందిపప్పు	31-0-0 32-0-0
చిన్న కందిపప్పు	23-0-0 27-0-0
శనగపప్పు	29-0-0 30-0-0
పెసరపప్పు	32-0-0 36-0-0
మినుపప్పు	46-0-0 48-0-0
లంకపిండి	26-8-0
16 శేర్ల జుణము	
నలియాలు	5-8-0 6-0-0
మెంతులు	8-8-0 8-12-0
వోము	3-8-0 4-0-0
12 శేర్ల జుణము	
అల్లం	5-0-0 5-8-0
యెల్లిగడ్డ	1-8-0 2-4-0
పల్కుమానె	9-3-0 9-4-0
40 శేర్ల జుణము	
నెయ్యి	100-0-0 110-0-0

ఈ ప్రకారము తూకోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టినవర్కులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

రాజ్యాంగ సవరణ బిల్లు

బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ ధృవీకరణ

బొంబాయి, ఫిబ్రవరి 16

1954 సంవత్సరపు రాజ్యాంగపు మూడవ సవరణబిల్లు ఏడవ షెడ్యూలుకు లోకసభ ఆమోదించిన సవరణను బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ నిన్న ధృవీకరించినది.

ఈ సవరణ కేంద్ర ప్రభుత్వానికి హానికారక ఉత్పత్తి మరియు ఆహారధాన్యాలు అవసరములో ఉపయోగించే నూనెగింజలు మరియు నూనెలు, ముడిపత్తి, జనుము, పత్తిగానము మొదలగు వాటిపై అధికారాన్ని ఇస్తున్నది.

(యు-పి-ఐ)

ప్రపంచ బ్యాంకు టీమ్

తిరిగి సింధునదీ ప్రాంతసర్వే

కొత్తఢిల్లీ, ఫిబ్ర 16

ప్రపంచ బ్యాంకు టీమ్ మార్చి నెలలో సింధునదీ ప్రాంతాన్ని మరొకమారు సర్వేచేయగలదని తెలుస్తున్నది. ఈ ప్రపంచ బ్యాంకు టీముకు ఇండియా పాకిస్థాన్ ఇంజనీర్లు తోడ్పడగలరు. ఇండియా పాకిస్థాన్ మధ్యగల కాలువ నీటివివాద సందర్భంలో ప్రపంచ బ్యాంకు ఈ టీముకు పంపుచున్నది. గత రెండు సంవత్సరములనుండి బ్యాంకు ఈ వివాదమును పరిష్కరించుటకు ప్రయత్నించుచున్నది. మార్చి నెలమధ్యలో ఈ టీము భారతదేశమునకు రాగలదు పాకిస్థాన్‌కు ఇక తొలుత మార్చినెల మొదటి వారములో వస్తుంది.

యు-పి-ఐ-

ప్రపంచ యువజనోత్సవం

జులై 31 నుండి ఆగస్టు 14 వరకు

కొత్తఢిల్లి, ఫిబ్ర 16

ఈతడవ ఐదవ ప్రపంచ యువజన ఉత్సవం యుద్ధంవల్ల నష్టపడిన హోలెండు రాజధానినగరం వార్సాలో జులై 31నుండి ఆగస్టు 14వరకు జరుగుతుంది.

ఈ యువజన ఉత్సవాన్ని ప్రపంచ యువక ప్రజాస్వామ్య ఫెడరేషన్ ఏర్పాటుచేస్తున్నది. ఇందు ప్రపంచపు వివిధ ప్రాంతాల యువకులు పాల్గొనగలరు. మొత్తం అన్నిప్రాంతాలనుండి 50 వేల డెలిగేట్లు ఈ అంతర్జాతీయ ఉత్సవానికివస్తున్నారు. గతసంవత్సరం ఈఉత్సవం బుకారెస్టులో జరిగినది.

ఈ ఉత్సవంలో జానపదనృత్యం. బ్యాలట్, శాస్త్రీయ జానపద సంగీతం, పియానో, వయోలిన్ మొదలగు యంత్రవాయిద్యం, వివిధ ఆటలపోటీలు జరుగగలవు. యు.పి.ఐ.

మిర్జా గాలిబ్‌కు శ్రద్ధాంజలి

ఢిల్లీలో హజరత్ నిజామొద్దీన్ దర్గాలో సమావేశం

కొత్తఢిల్లి, ఫిబ్ర16

ప్రఖ్యాత ఉర్దూకవి మిర్జాగాలిబ్ సమాధివద్ద నిన్న సాయంత్రం పలువురు కవులు సమావేశమై శ్రద్ధాంజలిని సమర్పించారు. దర్గాహజరత్ నిజామొద్దీన్‌లో వీరి జన్మదినం జరుపబడినది. ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ చైర్‌మెన్ శంకర్ ప్రసాద్ ఈసమావేశానికి అధ్యక్షత వహించారు. మీరు గాలిబ్ సొసైటి అధ్యక్షులు.

ఈసందర్భంలో ప్రముఖకవులు ఢిల్లీ రాష్ట్ర మాజీమంత్రి గోపీనాథ్ అమన్, జోష్ మలీహాబాదీ, గుల్జార్‌జాత్రీ, హరిచంద్ అఖ్తర్, తులిక్‌రామ్ ఉర్దూ సాహిత్యానికి గాలిబ్ చేసిన సేవను స్తుతిస్తూ వ్రాసిన తమ కవితను చదివి వినిపించారు. యు పి .ఐ.

హైద్రాబాదు పబ్లిక్ సర్వీస్ కమీషన్

ప్రకటన

నెం. (23) తేది 10-2-1955.

హైద్రాబాదు రోడ్‌ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటులో స్టాటిస్టికల్ మరియు పబ్లిక్‌రిలేషన్స్ ఆఫీసరు పదవికొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ప్రకటన రాబోవు భారీకొలువని గ్రహింపవలెను. ఈ పదవి శాశ్వత్ ఖాయమునది మరియు పదోన్నతి దొరకనిదిఅయితే గవర్నమెంటువారు పొందిపెంటుపోదువలన లాభములు గలవు. పదవిని ఒక నెల నోటీసుమీద ప్రభుత్వమువారు తీసివేయవచ్చును. నియమించబడిన అభ్యర్థి 2 నం॥ ప్రొబేషనుమీద పనిచేయుటకు సిద్ధమునగానుండి వెంటనే డ్యూటీలో ప్రవేశించి హైద్రాబాదు రాష్ట్రమున పనిచేయవలెను. ఆర్డర్లు పొందినతేదీనుండి ఒక నెల లోపు డ్యూటీలో చేరనియెడల అట్టిఆర్డర్లు రద్దుచేయబడును. ప్రత్యేక కారణములవలన ఈ గడువు పొడిగింపబడును. భారతజాతీయులు అర్హులు ఇతర విషయములు సమానమే హైద్రాబాదు రాష్ట్రమున 15 నం॥ తక్కువ లేక నివసించుచున్నట్లు సరియైనసర్టిఫికెటు పంపినవారికి ప్రత్యేకత చూపబడును. హైద్రాబాదు ప్రభుత్వమునచే తొలగింపబడినవారు మరియు ప్రభుత్వ ఉద్యోగులు అర్హులు.

యోగ్యతలు:- (ఎ) గుర్తింపబడిన యూనివర్సిటీనుండి మాస్టర్స్ లేక బానర్స్ లేక్చరు అర్థశాస్త్రము, కామర్సులు అధికముగా స్టాటిస్టిక్స్ థియరి మరియు ప్రాక్టిక్సులలో డిగ్రిపొందియుండవలెను. లేక పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రిలేక స్టాటిస్టిక్స్‌లో డిప్లమా గుర్తింపబడిన యూనివర్సిటీనుండి లేక ఇనిస్టిట్యూట్‌నుండి పొందియుండవలెను. (బి) హయిలెవల్ పనిచేసి కాగా అకౌంటింగ్ విస్తరంలో 6 మాసములు ట్రయినింగ్‌పొంది పనిచేసియుండవలెను. (సి) రోడ్‌ట్రాన్సుపోర్టు ఆర్గనైజేషనులో స్టాటిస్టికల్ డాటా యొక్క కంపిలేషన్ మరియు ఎనాలైసిస్‌నందు 2 సం॥ అనుభవము పొందియుండవలెను. (డి) ఇంగ్లీషుభాషలో రుచిపడవలె అనుభవముకలిగి డాఫ్టులు మరియు నోట్సు వ్రాయగలిగియుండవలెను.

అధికముగా:- ఆటోమొబైల్సు రిపేరు వర్క్‌షాపు యొక్క లెక్కలు మరియు పనులలో అనుభవముపొంది గడువకలిగియుండవలెను.

డ్యూటీలు:- స్టాటిస్టికల్ సెక్షను యొక్క కంటోలు సూపర్ విజన్, రోడ్‌ట్రాన్సుపోర్టు ఆర్గనైజేషన్ యొక్క స్టాటిస్టికల్ డాటాలో అనుభవముతో పనిచేయవలెను. మరియు వర్క్‌షాపునందు హాలెత్ మెకానిక్ ఇన్‌స్టాలేషన్ యొక్క పనులు మరియు లెక్కలు సూపర్ విజన్, ప్రజలకు సంబంధించిన విచారణలు సేరకుము ప్రజలతండి వస్తు జనరల్ బస్‌సర్వీసుల రాకపోకలగురించి డిపార్టుమెంటు యొక్క చర్యలగురించి ప్రకటన బస్సులనిల్పి ప్రకటనలకు సంబంధించి విషయములు మరియు రాకపోకల సర్వేసులగురించి పొడిగించుటకు సర్వేమున్నగునని చేయవలెను.

వేతనము:- ఐ. జి. రు. 250- 250- 15- 370- 370. ఇ. సి 15- 430- 20- 450.

వయస్సు:- 1955 మార్చి 10 వ తేదికి 30 నం॥ తక్కువకాకను 35 నం॥ ఎక్కువ లేకను యుండవలెను.

నోటు: గవర్నమెంటు స్టాండింగ్ ఆర్డర్లప్రకారము నిమ్నజాతులు నిమ్నతరగతులకు చెందిన అభ్యర్థుల వయస్సు విషయములోను, హయిదరాబాదు గవర్నమెంటుసుండి తొలగింపబడిన వారివయస్సు విషయములోను, మరియు గవర్నమెంటుఉద్యోగస్థుల వయస్సు విషయములోను రియాయతి ఉంటుంది.

సూచనలుగల నర్జీక దరఖాస్తుఫారములు యూ శాఖ్యాలయమునుండి ఆఫీసు పనిచేయువేళలయందు (శ॥ 10 గం॥ మొదలు 3 గంటలవరకు రు. 1/- నగదుగా కట్టినగాని లేక రు. 1/- విలువగల కోర్టుస్టాంపులతో ఆర్డరు హైద్రాబాద్ పబ్లిక్‌సర్వీస్‌కమీషన్ కాసుకు కాయు దా బాదు స్టేటు బ్యాంకు అని పంపిన పొందవచ్చును. (పెక్కులు, డాఫ్టులు, మనియార్డర్లు స్టాంపులు అంగీకరింపబడవు.)

నియమిత ఫారములపై దరఖాస్తులు రు. 5/- లు కాస్టు పోస్టల్ ఆర్డరుతో (నిమ్నజాతులు, నిమ్నతరగతులకు రు. 1-4-0 ఐ మాత్రమే) 1955 నం॥ మార్చి 10 వ తేదీకి ముందు పంపవలెను.

గవర్నమెంటు ఉద్యోగస్థులు తమ దరఖాస్తులను సరియైనమార్గము ద్వారా పంపవలెను. ప్రభుత్వోద్యోగులు తమ స్వజాతముకొరకు నియమిత ఫారములమీద రెండు దరఖాస్తులు పంపవలెను. ఒక దరఖాస్తు అవసరమైన డాక్యుమెంట్లతో సరియైనమార్గముద్వారా యని నర్జీపిచేస్తూ సరాసరి కమీషనరుకు పంపవలెను. మిగతా వివరములకు ఈక్రిందివారితో సంప్రదించవలెను.

కార్యదర్శి

పబ్లిక్ సర్వీస్ కమీషన్

ఉమీద్ మంజిల్, పామంజిల్ ప్రక్కన

సోమాజీదాగూడ, హైద్రాబాదు-(ద)

నేటిరాత్రి 12 వ వారం. నేటిరాత్రి

విజయా వారి 'మిస్సమ్మ'

(తెలుగు)

సాగర్ ప్యారమౌంట్

హయిద్రాబాదు. సికింద్రాబాదు.

(Trupix) విజయా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

బిమల్‌రాయ్ ప్రొడక్షన్స్

"నౌకరి"

తారలు: కిషోర్‌కుమార్, షీలరమణి, నూర్, అచల, కన్నయలాల్.

నిర్మాత దర్శకుడు: బిమల్ రాయ్.

ఒకే పర్యాయము:-

ప్రభాత్ ప్యారడైజ్ తిరందాజ్.

హయిద్రాబాదు. సికింద్రాబాదు. గుల్బర్గా.

బిమల్ రాయ్ ప్రొడక్షన్స్ వారిరిలీజ్.

(Cima) డిస్ట్రిబ్యూటర్లు: రషీద్ మెహత అండ్ కో. 8 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు.

రేపు సా॥ 3-30 గం॥ నుండి.

యన్. పి. ఫిలిమ్స్ వారి

"లాల్‌పరి"

అశోక్ టాకీస్

హయిద్రాబాదు.

Trupix.

ఆఖరి రెండు రోజులు మాత్రమే.

గుబ్బికర్ణాటక ప్రొడక్షన్స్

కాళహస్తి మాహాత్మ్యం

(తెలుగు)

రాజేశ్వర్ మార్కండేయ

సికింద్రాబాదు. వరంగల్.

(CIMA) కర్నాటక ఫిలిమ్స్ రిలీజ్.

హీరా ఫిలిమ్స్ వారి కానుక.

'చాందినిచౌక్'

తా: మీనాకుమారి, శేఖర్, స్మృతిబిశ్వాస్, కుమారి, ఆగ, జీవన్, క్రిష్ణకుమారి,

ఒకే పర్యాయము:

జమ్‌జుద్ మహల్ కమల్ మనోహర్

హయిద్రాబాదు. హయిద్రాబాదు. సికింద్రాబాదు.

Trupix) గిరీష్‌చిత్రా 6 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు ద్వారా విడుదల.

బర్మా బియ్యం

మద్రాసు, ఫిబ్ 16

ఫిబ్రవరి 13వ తేదీన 7815టన్నుల బర్మాబియ్యాన్ని తీసుకొని ఎస్. ఎస్ బహద్దుర్ అనే నౌక వచ్చినది. యీ మొత్తం బియ్యం కేంద్ర స్టోరేజ్ డిపోకు అలాట్ చేయబడినది,

యు.పి.ఐ

రెవిన్యూ, ఆబ్కారీ, అటవీశాఖల మంత్రి (శ్రీ) కొండా వెంకట రంగారెడ్డిగారు నేటి ఉదయం బయలుదేరి హైదరాబాద్ జిల్లా కేతిరెడ్డిగుల్లికి వెళ్ళి మధ్యాహ్నం తిరిగి వస్తున్నారు. నగరానికి తిరిగి వస్తూ చెవెల్లగ్రామంలో కూడ పర్యటిస్తారు

న్యూయార్క్ వ్రపత్తి

న్యూయార్క్ ఫిబ్16

పారంభం	34.38
ముగింపు	34 37

శ్రీ వరంగల్ డిస్ట్రిక్టు కోర్టులో

నె. 3/2/1955

కందిమల్లభద్రయ్య-పిటిషనర్స్

ఎదిరి

హైదరాబాదు ప్రభుత్వము

దావా-సక్సేషన్ సర్టిఫికేట్

యిందుమూలముగా తెలియపరుచునది యేమనగా (1) కందిమళ్ళ భద్రయ్య అనే వీరభద్రయ్య (2) కందిమళ్ళ చెన్నమల్లయ్య (3) కందిమళ్ళ చెన్నయ్య, చనిపోయిన కందిమళ్ళ శంకరయ్యకు కొమార్లమని, వారసులమని, యీ కోర్టులో సెక్సేషన్ సర్టిఫికటు కొరకు దరఖాస్తు యిచ్చినారు. దీని విచారణ (ఖ్ [illegible] కోర్టులో ది/ 25-2-55 వాయిదా వేయబడినది గాన యెవరికైనా ఆక్షేపణలు వున్నయెడల యీ కోర్టులో పై తేదీన హాజరయి జవాబు చెప్పుకోవలెను.

బి. పూర్ణయ్య

సూపరింటెండెంట్.

6వ సంయుక్తవారం

జెమిని వారి

బహుత్ దిన్ హువే

నేడే చూడండి.

దిల్‌షాద్ హయిద్రాబాదు

స్టేట్ చిత్ర సికింద్రాబాదు.

రాజశ్రీ విడుదల.

CIMA

EDITED PRINTED AND PUBLISHED BY N. NAROTHAM REDDY M.A., FOR THE GOLKONDA PUBLICATIONS LTD., AT GOLKONDA PRESS HYDERABAD.

ఆంధ్ర ఎన్నికల తృతీయ ఘట్టం

37 స్థానాలకు 116 గురు పోటీ

కర్నూలు, ఫిబ్రవరి 16

ఫిబ్రవరి 8వ తేదీన జరిగే ఆంధ్ర ఎన్నికల తృతీయ ఘట్టంలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, కార్యదర్శి శ్రీ కల్లూరి చంద్రమౌళి, ఆంధ్ర ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పి.వి.జి. రాజు, మాజీ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు శ్రీ ఆర్.వి. రామకృష్ణం రాజు ప్రభృతి 116 గురు 33 నియోజక వర్గాలలో పోటీ చేస్తారు,

ఇందు 33 జనరల్ 4 రిజర్వుడు స్థానాలు, మొత్తం 37 స్థానాలున్నవి. వాటిలోగల రిజర్వుడు స్థానాలలో ఒకటి షెడ్యూల్డు ట్రైబ్సుకు కేటాయించబడింది.

ఈనియోజక వర్గాలలో ఒకటైన పల్లిపాలెంలో శ్రీరెడ్డి కాశయ్య (కాం) పోటీ లేకుండా రిజర్వుడు స్థానం నుండి ఎన్నికయ్యే ఉన్నారు. అందువలన ఈ నియోజకవర్గంలో జనరల్ సీటుకే పోలింగ్ జరుగుతుంది.

ఈ 33 నియోజక వర్గాలలో 41,21,911 మంది జనాభా వుంది. అందు 21,92,046గురు ఓటర్లు. వీరిలో 11,01,247 పురుషులు: 10,90.799 స్త్రీలు ఉన్నారు.

ఈ పోలింగ్ పూర్తి కావడంతో 1,24,55,929 జనాభా తాలూకు 68,10,880 మంది ఓటర్లు తమ ఓట్లు వేశారు, రాష్ట్ర జనాభాలో యిది నగభాగం. మిగిలిన నియోజక వర్గాలలో 34వ ఫిబ్రవరి 23న 30వ 26వ తేదీన పోలింగు జరుగుతుంది.

ప్రకాశం మంత్రివర్గంలోని నలుగురు మంత్రులు నీలంసంజీవరెడ్డి, కడప కోటిరెడ్డి, పట్టాభి రామారావు, తెన్నేటి విశ్వనాథంలు పోటీచేసే నియోజక వర్గాలలో యిప్పటికే పోలింగ్ జరిగిపోయింది. మిగిలిన మంత్రులలో తిమ్మారెడ్డి ఎల్లుండిజరిగే పోలింగ్‌లో పోటీచేస్తున్నారు. ప్రకాశం, సంజీవయ్య ఫిబ్రవరి 23వ తేదీన జరిగే పోలింగ్‌లో పోటీచేస్తున్నారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నరేపల్లి, ఆత్మకూరు అనే రెండు నియోజకవర్గాలలో పోటీ చేస్తున్నారు. అందు నర్సేపల్లి ఫిబ్రవరి 18న, ఆత్మకూరులో ఫిబ్రవరి 27న పోలింగు జరుగుతుంది. నర్సేపల్లిలో శ్రీ. కాలకోటిరెడ్డి (కమ్యూనిస్టు) బి. వెంకటమల్లారెడ్డి, బి. సుబ్రహ్మణ్యం అనే స్వతంత్రులు పోటీచేస్తున్నారు, ఆత్మకూరులో ఎం. శంకరరెడ్డి (కమ్యూనిస్టు) జి-సి- కొండయ్య (స్వ) పోటీచేస్తున్నారు

37 స్థానాలకు 116గురు పోటీ చేస్తున్నారు. అందు 29 గురు కాంగ్రెసు ఆరుగురు శ-ఎల్-పి ఒకటి ప్రజాపార్టీ 33గురు కమ్యూనిస్టులు. 10 మంది స్వతంత్రులు పోటీచేస్తున్నారు-

ఇందులో13స్థానాలకు ముఖాముఖి పోటీ జరుగుతుంది' ఐక్య కాంగ్రెసు ప్రంటు, కమ్యూనిస్టుపార్టీ 11స్థానాలకు ముఖాముఖిపోటీకి తలబడుతున్నారు. ఒకచోట ప్రంటు, పి-ఎస్-పి, మరో చోట కమ్యూనిస్టు స్వతంత్రుల మధ్య ఈ ముఖాముఖి పోటీ జరుగుతున్నది-

ఇందులో రద్దయిన శాసనసభా సభ్యులు 20మంది తిరిగి పోటీ చేస్తున్నారు- వారు శ్రీయుతులు శ- వెంకటనారాయణదొర (కాం) పి- సుందరికాక్షాచార్యులు (శ-ఎల్-పి-), పి-వి-జి-రాజు (పి-ఎస్-పి-), రాజా సాగి సూర్యనారాయణరాజు (కాం, శ-రామమూర్తి (స్వ) ఎన్- రామారావు (శ-ఎల్-పి-) పి- రామారావు (కమ్యూ) జి.ఆంజనేయులు (కమ్యూ. జి-తోటసెఖ (కమ్యూ), ఎన్-వి-ఎల్-నరసింహారావు (పి- ఎస్- పి-) ఎం-నాగేశ్వరరావు (కాం., డి- లక్ష్మయ్య (కమ్యూ), పి- వెంకటశివయ్య (కమ్యూ) జి-యలమందారెడ్డి కమ్యూ) బత్తినరాకృష్ణారెడ్డి (పజా), పి-తిమ్మారెడ్డి (కాం), శివరామరెడ్డి (కమ్యూ, ఎన్- నారాయణప్ప (కాం) ఎన్-వెంకటయ్య (కాం) ప్రభాకర చౌదరి [కమ్యూ]-

ఈజట్టులో పోటీచేస్తున్న వారిలో ముగ్గురు స్త్రీలున్నారు- అందు యిరువురు కమ్యూనిస్టుల తరఫున, ఒకరు కాంగ్రెసు తరఫున పోటీ చేస్తున్నారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ కె-వి-వల్లభరావు భార్య డా॥ శ్రీమతి లక్ష్మి ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ పి-వి-జి రాజు, మరో కాంగ్రెసు అభ్యర్థి డా॥ వి-వి-నంజీవరావుతో పోటీచేస్తున్నది- శ్రీమతి డి- అనసూయ (కమ్యూ) పుయ్యూరులో కాకాని వెంకటరత్నం [కాం]తో పోటీచేస్తున్నది-మరొకరు అసెంబ్లీ మాజీ డిప్యూటీస్పీకర్ శ్రీమతి పోడపం అనుమ్న రాజు (కాంగ్రెసు) అతిథిలుండి ఎన్-ఆర్- జాట్ల అనే సూర్యనారాయణ రాజుతో పోటీ చేస్తున్నది-

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఆర్-వి- రామకృష్ణం రాజు కాంగ్రెసువదిలి స్వతంత్రుడుగా చిత్తూరుజిల్లా వదమలపేట నియోజక వర్గంలో పోటీ చేస్తున్నారు- ప్రకాశం మంత్రి వర్గానికి వ్యతిరేకంగా ఓటు చేసిన ఆంధ్ర ప్రజా పార్టీ కార్యదర్శి శ్రీ బత్తిన రాకృష్ణారెడ్డి కావలినియోజకవర్గంలో ఐక్య కాంగ్రెసు జిల్లాటుపై కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఆల పాటి రామచంద్రారెడ్డితో పోటీ చేస్తున్నారు-

ఇరువురు ముస్లిం అభ్యర్థులు షేక్ మహమ్మదు రహంతుల్లా [కాం] కడపనుండి ఖాదర్ [స్వ] గుంటూరు నుండి పోటీ చేస్తున్నారు-

దలితజాతి సంఘ సమావేశం

హైదరాబాద్, ఫిబ్ 16

వెనుకబడిన తరగతులసంఘం దలిత జాతి సంఘాల కార్యవర్గాల సభ్యులు, తదితర ప్రముఖ హరిజన కార్యకర్తలు ఫిబ్రవరి 18వ తేదీ ఉదయం 9 గంటలకు కాచిగూడ హాలులో శ్రీ శంకరదేవ్ అధ్యక్షతలో సమావేశమై తమ సమస్యల్ని చర్చించుకొంటారు.

సికింద్రాబాద్, బాలానగర్, బొల్లారం తదితర ప్రదేశాల హరిజన కార్యకర్తలు ఫిబ్రవరి 19వ తేదీ రాత్రి 7 గంటలకు సికింద్రాబాద్‌లో సమావేశమౌతున్నారు. శ్రీ శంకరదేవ్ దలితజాతి సంఘ నిర్మాణంపై ప్రసంగిస్తారు.

హైదరాబాద్ రాష్ట్ర దలిత జాతి సంఘ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20వ తేదీన గుల్బర్గాజిల్లా యినగుండిలో హరిజన మహాసభ జరుగుతుంది.

మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలులో హరిజన కార్యకర్తల శిబిరం తెరువబడింది. ఈ శిబిరం ఫిబ్రవరి 18వ మరుసటిరోజు సాంఘిక సేవాశాఖ ఉపమంత్రి శ్రీ శంకరదేవ్ దర్శనలో పాల్గొంటారు.

ఈ సందర్భంలో నాగరకర్నూలులో దలితజాతి సంఘశాఖ తెరవబడుతుంది.

ప్రపంచ శాంతి

ప్రజాస్వామిక ప్రాతిపదిక పైననే సాధ్యమని కొత్రీల్ వాలా

బోన్, ఫిబ్రవరి 16

ప్రజాస్వామ్య ప్రాతిపదిక పైననే ప్రపంచ పరిస్థితి కొనసాగడమని సిలోన్ ప్రధాని సర్ జాన్‌కొటేల్ వాలా ఇక్కడ అభిప్రాయపడినాడు,

బంగారు గ్రంథంపై సంతకం చేసిన తర్వాత టౌన్‌హాలులో మాట్లాడుతూ వీరు ప్రపంచం ఆనందము సుఖకరమైన దిగా ఉండుటకు జర్మన్ నిపుణత విజ్ఞానం అవసరమని అన్నారు. కౌన్సిలర్ పార్లమెంటు అధ్యక్షులు సర్ జాన్‌కు ఆహ్వానించారు. (యు.పి.ఐ)

జీవరక్షణ జ్ఞాన ప్రచారక మండలి

హైదరాబాద్, ఫిబ్ 16

జీవరక్షణ జ్ఞాన ప్రచారక మండలి నాయకులు తమ బాధ్యతలో జనవరి 2 నుండి ఫిబ్రవరి 11వరకు 1200 మైళ్ళ పర్యటనను పూర్తి చేసి హైదరాబాద్‌కు తిరిగివచ్చారు. వారు తమ పర్యటనలో భజనలు, ప్రసంగాలు, మేజిక్ లాంతరు ప్రదర్శనల ద్వారా ప్రజానీకం అలవాటుపై మండలి సిద్ధాంతాలను ప్రచారం చేశారు. అంతులేని నిర్మూలించవలసిన అవశ్యకతను కూడ వారు పేర్కొన్నారు. మొత్తం వారు మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, నాందేడు జిల్లాలలో 27 ప్రదేశాలను, యీ క్షేత్రాలు, అమరావతి, నాగపూర్‌లను పర్యటించారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎల్. ఎస్. మిశ్రా రిటైరు అవుతున్న సందర్భంలో హైదరాబాద్ మెడికో-లీగల్ సొసైటీ ఫిబ్రవరి 19వ తేదీ సాయింత్రం 5-15 గంటలకు ఉస్మానియా వైద్యకళాశాల వద్ద విందు చేస్తుంది.

ఆంధ్ర హరిజనుల్లో హైబాదనాయకుల ఉద్బోధ

ప్రతిచోటా కాంగ్రెసునే బలపరుస్తామని హరిజనుల దీక్ష

హయిద్రాబాద్, ఫిబ్ 15

హయిద్రాబాద్ రాష్ట్ర దలితజాతి సంఘ కార్యదర్శి వి. రామారావు, ఉపాధ్యక్షుడు డి. రాజయ్య, కర్నాటకశాఖ అధ్యక్షుడు అంబాదాస్, కార్యవర్గ సభ్యుడు డి. దానయ్య ఇతర హరిజన కార్యకర్తలు రాయలసీమ (క్రోణాచలం నియోజక వర్గం) లో ఆంధ్ర ఎన్నికల ప్రచార పర్యటనలోపే నగరానికి వచ్చారు. వీరు 25 గ్రామాల్లో తిరిగి హరిజనులనుద్బోధించారు. ప్రతిచోటా వీరికి స్వాగతమీయబడి కాంగ్రెసునే తాము గెలిపిస్తామని హరిజనులు వాగ్దానం చేశారు.

రాష్ట్ర వ్యవసాయశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ అరిగె రామస్వామిఆంధ్రలో తన రెండవసారి పర్యటనలో 8 నియోజకవర్గాలందు 20 బహిరంగ సభల్లో ప్రసంగించారని అన్ని చోట్లా హరిజనులు కాంగ్రెసునే బలపరుస్తామని వాగ్దానాలు చేశారని విజయవాడ నుండి తెలుస్తున్నది. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను కమ్యూనిస్టు జీవన విధానంవలనికి రాదనీ ఉత్తమసంప్రదాయాలూ స్వాతంత్ర్యేచ్ఛలఆంధ్రులు కమ్యూనిస్టుల మోసపు మాటలకు గురికారాదనీ హరిజనుల భవిష్యత్తు కాంగ్రెసు చేతుల్లోనే సైభద్రంగా ఉండగలదనీ ఆంధ్రులు యీ నాడు నడుంకట్టి తమకు నెత్రాలపట్ల విశ్వాసంఉందనీ కమ్యూనిస్టులను బలపరచబోమనీ ప్రపంచానికి తెలుపాలనీ శ్రీ రామస్వామి తన ఉపన్యాసాల్లోఉద్బోధించారు. ఆయన ఇప్పుడు అత్తిలిలో పర్యటిస్తున్నారు.

సుంటూరుజిల్లా నుండి అసెంబ్లీకిగల 25 సీట్లలో కనీసం 22 సీట్లయినా కాంగ్రెసు ఫ్రంట్‌కు రాగలవనిసుంటూరు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. హనుమంతయ్య కృష్ణాగుంటూరు జిల్లాల్లో పర్యటించి పరిస్థితులను తెలుసుకొని ఎ-పి-సి-సి అధ్యక్షుడు గోపాలరెడ్డి ఎస్. కె. పాటిల్‌గార్లకు నివేదికనందిస్తూ తెలిపారు. కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టుల బలముకుబడి నశించిందని మొదటిరోజు ఎన్నికల తర్వాత ఆ జిల్లా పర్యటన నలిపిన యీయన పేర్కొన్నారు.

పి-ఎస్-పి నాయకుడు డా॥ లోహియా పేడిక్కడుండి కైలులో నాగపూర్ వెళ్ళుతూ ఆంధ్రలోని పి-ఎస్-పి-కి యీ మారు 10 నుండి 25 వరకు సీట్లు లభించవలవని అభిప్రాయాన్ని వెల్లడించారు.

[ఎ-ఎస్-ఎస్,యు-పి-ఐ]

.....

పొగత్రాగరాదని నిషేధం

అమ్రేలీలో గొల్లవారి నిర్ణయం

రాజకోట, ఫిబ్రవరి 16

అమ్రేలీ జిల్లాలోని గొల్లవారు పొగత్రాగడాన్ని నిషేధించుకున్నారు. ఈ నిషేధనియమాన్ని అల్లంఘించిన వారు రు. 25 జరిమానా ఇచ్చుకోవలసి ఉంటుంది. ఇలా ప్రోగయ్యేధనం ఒక నిధిగా ఉంచి గొల్లవారి అభివృద్ధికి వినియోగించాలని కూడా వారు నిశ్చయించుకున్నారు.

ఇటీవలగా ఒకసమావేశంలో యీ పొగత్రాగుడు నిషేధించబడినప్పటి నుండి ఎవరూ యిక్కడ పొగత్రాగనూలేదు. జరిమానా చెల్లించవలసిన రానూ లేదు. (యు-పి-ఐ)

అఖిల హయిద్రాబాద్ వ్యాపార మహాసభ

హైదరాబాద్, ఫిబ్ 16

అఖిల హయిద్రాబాద్ వ్యాపార మహాసభ అడ్‌హాక్‌కమిటీ వచ్చేమాసంలో మార్చి 4 తేదీలోగా హయిద్రాబాద్ శాసనసభ్యులు తదితర నాయకులను, విందుజరిపి బహుముఖ అభ్యుదయపథమున్ను, ఆంధ్ర రాష్ట్ర అభ్యుదయపథమున్నును వాటివలన వ్యాపారస్తులకు ఎదురౌతున్న యిబ్బందుల్ని వివరిస్తారు. తమసమస్యను వారు శాసనసభ బడ్జెటు సమావేశంలో లేవనెత్తడానికి వీలుగా తమిందు ఏర్పాటు చేయబడుతుంది.

హిమాలయాలకు స్త్రీల జట్టు

ఖాట్మండు, ఫిబ్ 16

ఈ సంవత్సరం వేసవి కాలంలో జూలై శిఖరం (23,000 అడుగులు) ఎక్కడానికి బ్రిటిష్ మహిళా జట్టుకు నేపాల్ ప్రభుత్వం అనుమతి యిచ్చినది.

హిమాలయాలను అధిరోహించడానికి స్త్రీల జట్టు ప్రయత్నించడం యిదే ప్రథమం. శ్రీమతి డి. ఎం. హెచ్. జాక్సన్ దీనికి నాయకత్వం వహిస్తున్నది.

ఈ జట్టు ఖాట్మండుకు ఏప్రిల్ రెండవ వారంలో చేరుతుంది.

ట్రాక్టర్ బోల్తాపడి ఏడుగురి మరణం

అమరావతివద్ద విషాద సంఘటన

నాగపూర్, ఫిబ్ 16

నిన్న ఉదయం అమరావతికి 11 మైళ్ళదూరంలో పోహోరా గ్రామం వద్దగల అమరావతి చందూరురోడ్డు వద్ద ఒక ట్రాక్టరు ట్రాలీ తిరగబడటంవలన ఏడుగురు చనిపోవడం, ఇరువురు తీవ్రంగా గాయపడటం జరిగింది.

ఈ ట్రాక్టరు ట్రాలీలో ప్రయాణిస్తున్నవి. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హిందీ పరీక్షలు

ఖమ్మం, ఫిబ్ 16

హయిద్రాబాద్ రాజ్య హిందీ ప్రచారసభ హయిద్రాబాద్ శాఖ ఖమ్మం మెట్టు కేంద్ర పాఠశాలలో హిందీ పరీక్షలు జరుపబడినవి. పరీక్షానంతరం సాయంకాలం 5గం. కేన్నర లకు పరీక్షాపాఠ్యాయులు శ్రీ బి. రామమూర్తి బి. పి. గారి అధ్యక్షతన సమావేశము జరుపబడినది. శ్రీ కోటారి అనంత రామయ్యగారు పారంభించిరి. అధ్యక్షులు రాష్ట్రభాష యొక్క విశిష్ట భవిష్యత్తులో దానికల ఉజ్వల స్థాయిని గురించి ఉపన్యసించిరి. వ్యవస్థాపకులు శ్రీ బి. వెంకటనారాయణగారు స్థానికంగా సుమారు 12 నుండి మండి జరుగుచున్న హిందీ పరీక్షలు దాని అభివృద్ధిని నిరోధించుచు కృతజ్ఞతాభివందనములతో సభను ముగించిరి.

రేడియో

హైదరాబాదు

గురువారం, ఫిబ్రవరి 17

411.0 మీటర్లు(730 కిలోసై)

ఉ॥ 6-50 *సుప్రభాత్, 6 6-55 కార్యక్రమ సమీక్ష, 7-00 తెలుగున వార్తలు, 7-15 హెచ్. ఎస్. గురు రాజాచార్, 7-45 వాద్యసంగీతము 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు, 8-30 వాద్యసంగీతము 9-00 *ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కవాలి,రి- 12-50 మ. వా. 1-00 మహిళా సమాజం మంచి ఆహారము, డాక్టరుతో పరిచయము నాటిక పబ్లిక్ కథ వంటకములు, 1-45వేణువు,రి- 1-50తెలుగున వార్తలు, 2-00 *ప్రసారసమాప్తి, 3-30 *పాఠశాలలకు తెలంగాణా దేవళములు, రేణుకాదేవి దేవళము, మున్నగునవి ప్రసంగము హిందీపాఠము 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ఆంబదాస్ ఆప్టేఖయాలు మధువంతి, 5 45 సరళ సంగీత్, (ఎ.ఇ.)6-00మరాటీలో కార్యక్రమము, 6-30 అలీఆక్బర్ ఖాన్ ఝీలేఖాన్,రి. 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 గానమీమీ, అసెంబ్లీ చర్చల సమీక్ష హయిదరాబాద్‌లో వ్యవసాయ పరిశోధన ప్రసంగము ఎ. ఎస్. మూర్తి, 7-00 తెలుగునవార్తలు, 7-15 గ్రామ సీమ వ్యవసాయ, పశు, ఆరోగ్యవిషయమున లపై శ్రోతల ప్రశ్నలకు సమాధానములు, 7-45 కన్నడమున వార్తలు, 8-00 భజదాస్ వలె, 9 00 ఆంగ్లమున వార్తలు. 9 15 ఉర్దూలో వార్తలు, 9-30 వాద్యసంగీతము 10-30*ప్రసార సమాప్తి.

ఉభయ చైనాల గుర్తింపు

ప్రస్తుత పరిస్థితుల్లో అనుసరణీయమని మహమదలీ

కరాచి, ఫిబ్ 16

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో పొరోజా కమ్యూనిస్టుచైనా ప్రభుత్వాల రెండిన గుర్తించడం ఉత్తమమైన మార్గంగా తనకు కాన్పిస్తుందని పాకిస్థాన్ ప్రధాని మహమదలీ గత రాత్రి ఇక్కడ తెలిపారు.

డకాక్కడండి రాగానే పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూనయుక్త రాజ్యసమితి రెండు చైనాల గుర్తించడంవల్ల ఈ సమస్యను పరిష్కరించుటకు మార్గంఏర్పడవచ్చునేమో అనిఅభిప్రాయ పడ్డాము. ఈ పద్ధతిని అనుసరించడంవల్ల ఆగ్నేయ ఆసియారక్షణ వ్యూహంలో జాతీయచైనా పాల్గొనే అవకాశమన్నాడుడగ కాశం ఉందని.

సాంఘిక సేవా శాఖ ఉపమంత్రి శ్రీ శంకరదేవ్ నిన్న బయలుదేరివెళ్ళి మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించి నేడు నగరానికి తిరిగి వచ్చారు.

హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్

హైద్రాబాదు (ద)

18-2-55 తేదీ సాయంత్రము 5 గం॥ జరుగనున్న కార్పొరేషన్ మాన సమావేశములో ఈ క్రింది విషయములు కూడా చర్చించబడును.

26. లైసెన్సు మార్కెట్లు మరియు పశువధశాలల కమిటీలకు చెందిన నన్సుపెక్షన్ నోట్సుకు సంబంధించిన మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్తుయొక్క సమాధానముల ననుసరించి లైసెన్సు మార్కెట్లు మరియు పశువధశాలలతీర్మానము.
27. అడ్‌హాక్ కమిటీ తీర్మానము [హయిద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ యొక్కయు మరియు ఇతర కమిటీలయొక్కయు తీర్మానములకు వ్యతిరేకముగా తీసికొనబడినచర్యలను పరిశీలించుటకు]
28. సర్దార్ జొగేందర్ సింగ్ మరియు మిస్. దెలామాల యొక్కయు స్థానములలో మునిసిపల్ కౌన్సిలర్ల నామినేషన్లకు సంబంధించిన మునిసిపల్ కమీషనరు మెమోరాండము.

ప్రేమ్ చంద్.

మునిసిపల్ సెక్రెటరి.

సువర్ణావకాశము.

భారతదేశములో ఒక గొప్ప బూట్‌పాలిష్ ఫ్యాక్టరీలో మాలు ఆటోమ్యాటిక్ మిషనరీ ద్వారా తయారు అగుచున్నది. మాలు నాణ్యమైనదిగా నుండుటచే హయిద్రాబాదు ప్రభుత్వము బిహార్ మధ్యప్రదేశ్ మద్రాసు రైల్వే మరియు పోలీసు భారత ప్రభుత్వపు డిఫెన్సు మినిస్ట్రీశాఖ వారు కొనుచున్నారు. తమ ప్రాంతములో ఈ మాలుకు ఏజన్సీ తీసికొనదలచిన వారు కంపెనీ ప్రతినిధియగు శ్రీ రాజేంద్రలాల్, ఎం. ఎస్. సి. గారితో సొంతముగా అన్ని విషయములలో వెంటనే సంప్రదింప వచ్చును. వీరు ఆలిబ్ రోడ్డులోని విక్కాజీ హోటలులోమన్నారు.

మేనేజరు,

అమర్ ఇండస్ట్రీస్, ఢిల్లీ.

చీరెలు. మరియు ఇతర వస్తువులకు

విజైసేల్స్ ఎంపోరియమ్

పాపు వద్ద

మొదటి ఫ్లోర్. కపూర్‌చంద్ బిల్డింగ్.

సుల్తాన్‌బజారు, హయిద్రాబాదు.

నిలిచి కాలటకు

అమితవేడినిచ్చుటకును

COALSITE

నగరములకును, హోటలులకును, కర్మాగారములకును అద్భుతముగా పనిచేయును.

smokeless fuel

పరిశ్రమలకు ధరలకు

ఉప్పల్ రోడ్ హైదరాబాద్.

& INDUSTRIAL RESEARCH

CENTRAL LABORATORIES FOR SCIENTIFIC

రేపే సా॥ 3-0 గం॥ బ్రహ్మాండమైన విడుదల.

మరువరాని మహత్తర చిత్రము.

ఆంధ్రదేశమున అద్భుత కీర్తి నార్జించిన గాథ.

రాగిని చిత్రాస్

'అర్ధాంగి' (తెలుగు)

(స్వయం సిద్ధ కథ)

దర్శకత్వం: పి. పుల్లయ్య

తారలు:- సావిత్రి, శాంతకుమారి, నాగేశ్వరరావు, జోగారావు, కుటుంబరావు, సరస్వతి.

ఒకే పర్యాయము: సాగర్ హయిద్రాబాదు. మార్కండేయ, వరంగల్. రాజేశ్వర్ సికింద్రాబాదు. నవాబ్ టాకీస్, ఖమ్మం.

CIMA రాజశ్రీ రిలీజ్.